# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




వెంకటపాలెంలో శ్రీనివాస కల్యాణం... సీఎం చంద్రబాబును ఆహ్వానించిన బీఆర్ నాయుడు

2


అనంతపురము | సంపుటి:02 | సంచిక:185 | శనివారం | మార్చి 15, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana




# రాజకీయాలు దిగజారి పోతున్నాయా.. దిగజార్చు తున్నారా...?



-కేసుల కోసమే కుస్తీ పడుతునట్లుంది...
-నాడు రాజారెడ్డి రాజ్యాంగం అన్నారు...
-నేడు రెడ్ బుక్ రాజ్యాంగం అంటున్నారు...
-ఉన్నది ఒకటే రాజ్యాంగమే గా
-ఎవరికి వారు రాసుకుంటే అది బుక్ అవుతుంది
-పార్టీకొక అజెండా...జెండా
-ప్రజలఅజెండా ఏది.. ఎక్కడుంది...
-చరిత్ర సృష్టించక పోగా చరిత్ర తిరగరాస్తుంటే..
-ప్రజాప్రయోజనాల కంటే స్వప్రయోజనాలే అధికం అవుతుంటే...
-పార్టీ కార్యాలయాలుగా ప్రభుత్వ కార్యాలయాలు అవుతుంటే...
-పేరుకే పెద్దల సభ ..అక్కడ ఉన్న పెద్దలెవరు...
-చెప్పుకోవడానికే పెద్దరికం...చేసేదేంత చిన్న రికమేగా ..
-శాసనసభ అంటే చులకన భావన ఉంటుంటే ..
-వీరిని శాసన సభ్యులని ఎందుకు పిలవాలి...
-వీరు చేసిందే.. చేసేదే శాసనమా..
-ఏది చేసినా ప్రజలు చూస్తూ ఉండాలంతే..
-వీరి వల్ల నలిగిపోతున్నదెవరు.. నష్ట పోయేదెవరు...
-నయా రాజకీయాలు నట్టేట ముంచెదేవరిని...

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నికలు. రాజకీయ పార్టీలు, పార్లమెంటరి విధానాలు, అధికార వ్యవస్థ ల తీరుతో విసిగి వేసారిపోయిన ప్రజలు ఒక నాటి ఆంగ్లేయుల పాలనను గుర్తు చేసుకుంటారని స్వాతంత్ర్యము రాకమునుపే చక్రవర్తి

మిగతా 2లో

# ఆలస్యం చేయకుండా పేర్లు పంపండి

**- నామినేటెడ్ పోస్టుల భర్తీపై చంద్రబాబు కసరత్తు**
**-దరఖాస్తులన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నామన్న చంద్రబాబు**
**- టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రవ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నామినేటెడ్ పదవుల కోసం వచ్చిన 60 వేల దరఖాస్తులు అన్నింటినీ నిశితంగా పరిశీలించి సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమించనున్నట్లు వెల్లడించారు.వైఎస్సార్సీపీ



నేతలతో సంబంధాలు వద్దు: పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నందున, పేర్ల సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు చేస్తున్న ఆలస్యం తగదని హితవు పలికారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదవుల కోసం అందించాలని ఆదేశించారు. తెలుగుదేశం నాయకులు ఏ స్థాయిలో కూడా వైఎస్సార్సీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని పునరుద్ఘాటించారు.

గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకుండా ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నందున, మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దని, రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

మిగతా 2లో

# జనసేన ఆవిర్భావ దినోత్సవం చంద్రబాబు, లోకేశ శుభాకాంక్షలు

2లో

# వీరు మున్సిపల్ అధికారులేనా.. మీడియేటర్ లా..?



-కథనం వచ్చింది కూర్చొని మాట్లాడు కోండని సలహా..
-రంగంలో కి దిగిన ముఠా మేస్త్రీ...
-మీరు మాట్లాడండి అంటున్న మెస్త్రీ...
-ఏమి మాట్లాడాలి అంటే కథనం రాయొద్దంట...
-ఏవరు చెప్పారంటే కార్పొరేషన్ వారంటున్న మెస్త్రీ...
-వారికి అన్ని చూసుకున్నామని అయిన కన్నాలు వేస్తున్నారని గగ్గోలు...
-అన్ని చూసుకుంటే అన్ని కన్నాలు అన్ని సార్లు వేశారంటే మౌనం...
-ఇది 53వ డివిజన్ చేపల మార్కెట్ బిల్డింగ్ వ్యవహారం...
-ఇందులో ఏది నిజం... ఏది అబద్ధం...
-బిల్డింగ్ నిర్మాణం అక్రమనే కన్నాలు వేశారు...
-కన్నాలు వేసి సున్నాలు పూస్తారు
-మళ్ళీ కన్నాలు వేస్తున్నారు... సున్నాలు వేయాలంటే...?
-ఓన్ టౌన్ మున్సిపల్ చట్టాలే వేరా...

సమగ్ర కథనం వచ్చే సంచికలో..

# అడగకుండానే వరాలిస్తాడు.. ప్రజల బాగోగులు చూసే వ్యక్తి పవన్



**-కాకినాడ జిల్లా చిత్రాడలో జనసేన 12వ ఆవిర్భావ సభ**
**- పలు కీలక వ్యాఖ్యలు చేసిన పవన్ సోదరుడు నాగబాబు**

ప్రజాభూమిప్రతినిధి,చిత్రాడ

నాయకులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కొణిదెల నాగబాబు అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం శివారు చిత్రాడలో జరుగుతున్న జనసేన 12వ ఆవిర్భావ సభకు హాజరైన నాగబాబు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఏం జరుగుతుందో అందరూ చూశామని, నోటిదురుసు ఉన్న నేతకు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని అన్నారు. రాజకీయాల్లో జాగ్రత్తగా మాట్లాడాలని పవన్ కల్యాణ్ చెప్పారని తెలిపారు. జగన్ లాంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నారని కానీ అవన్నీ కలలుగానే ఉన్నాయని విమర్శించారు. ఇటీవల జగన్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని నాగబాబు ఎద్దేవా చేశారు.మరో 20 ఏళ్ల వరకు కలలు కంటూనే ఉండాలని జగన్‌కు సలహా ఇస్తున్నాట్లు నాగబాబు తెలిపారు.

మిగతా 2లో



2లో

# మంగళగిరి వాసులకు జీవితాంతం గుర్తుండిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలు

**-100 రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు**

**- మంగళగిరి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ, నిడమర్రు ఫ్లైఓవర్ పనులకు పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమం:లోకేష్**

ప్రజాభూమి

## రేకుల షెడ్డులో రేపటి పౌరులు

ప్రజాభూమి పలాస:
వజ్రపుకొత్తూరు మండలం లింగాలపాడు ప్రాథమిక పాఠశాలకు సొంత భవనం లేకపోవడంతో ఇలా ఓ రేకుల షెడ్డులోనే తరగతులు నిర్వహిస్తున్నారు. పాత భవనం పూర్తిగా శిథిలం కావడంతో కొన్ని రోజుల కిందట తొలగించారు. ఆ స్థానంలో కొత్తది నిర్మించలేదు. ప్రస్తుతం ఎండ తీవ్రత పెరగడంతో వేడి తగలకుండా పరదాలు కట్టి పాఠాలు బోధిస్తున్నారు. పక్కా భవనం లేక ఇప్పటికే కొందరు విద్యార్థులు ప్రైవేటు బడులకు వెళ్లిపోయారు. అంగన్‌వాడీ కేంద్రం కూడా ఇదే షెడ్డులో కొనసాగుతోంది.

పాఠశాల పుస్తకాలు, విలువైన సామగ్రికి రక్షణ లేదని, పక్కా భవనం మంజూరు చేయాలంటూ ఉపాధ్యాయులు, గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై ఎంఈవో దాశరథి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు

## రాజకీయాలు దిగజారి పోతున్నాయా.. దిగజార్చు తున్నారా...

మొదటిపేజీ తరువాయి
రాజగోపాలాచారి చెప్పిన విదంగా నేడు దేశ వర్తమాన కాలపరిస్థితులు తయారు కావడం ఈ దేశ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమా అని అనుకోవాల్సింది వస్తుంది. కారణం నేడు రాజకీయ పార్టీల వికృత చేష్టలు ,అధికార దాహం,డబ్బు మత్తుతో ప్రజానీకాన్ని మరిచి కేవలం వారి స్వార్ధ పూరిత ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని చెప్పక తప్పడం లేదు.

ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తరువాత రాజకీయ విలువలు రోజు రోజుకు పతనావస్థకు చేరుకుంటున్నాయని చెప్పడం లో సందేహ పడాల్సిన అవసరం లేకుండా పోయింది. పవిత్ర మైన అసెంబ్లీ సాక్షిగా పరమ భూతులు మాట్లాడే స్థాయికి దిగజారి పోయిన వ్యవస్థను బహుశా ఈ ప్రపంచంలో కేవలం నవ్యాంధ్రప్రదేశ్ లోనే జరిగిందని చెప్పాలి. వైఎస్ మరణంతో వైఎస్సార్ సీపీ ఆవిర్భావం తరువాత నవ్యాంధ్రప్రదేశ్ లో రాజకీయ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చెప్పాలి. వైసీపీ అధినేత గతను అరెస్ట్ చేసి జైలు కు పంపి బెయిల్ పై విడుదల అయిన తరువాత రాష్ట్ర రాజకీయాలు ఏ రోజుకారోజు అనూహ్య మలుపులు తిరగాయని అనడంలో సందేహం లేదు.2014 ఎన్నికల్లో ప్రతిపక్ష పాత్ర లో ఉన్నప్పుడు అసెంబ్లీ లో అవమాన కర రీతిలో ఇరు పార్టీల సభ్యులు దిగజారి ప్రవర్తించారు. జగన్ సొంత మీడియా ప్రభావం నాటి అధికార పార్టీని ఉక్కిరిబిక్కిరి చేయడం జీర్ణించుకోలేక పవిత్రమైన అసెంబ్లీ సంప్రదాయం ను అన్ని రాజకీయ పార్టీలు కలిపి చెడగొట్టాయి.ఆ తరువాత 2019లో అధికారం లోకి వచ్చిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం నుంచే పత్రికా వ్యవస్థ పై పెద్ద స్థాయిలో విరుచుకుపడ్డారు. అదే స్థాయిలో ప్రతిపక్ష పార్టీ పై ఏ అవకాశం దొరికిన వదలకుండా చట్టంలో ఉన్న లొసుగులను ఏమాత్రం వదలకుండా అరెస్ట్ లతో అల్లకల్లోలం సృష్టించారు. దేశ చరిత్రలో అధికార వ్యవస్థ ఎన్నడు కూడా వైసీపీ పార్టీ కోసం పని చేసినట్లు చూసిన దాఖలాలు లేవు. అమ్మో పోలీసు వ్యవస్థ మొత్తం అధికార పార్టీ కనుసన్నల్లోనే పని చేసిందనే అపవాదు మూటగట్టుకుంది. అది కాస్త మితిమీరి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ ప్రభావం ఈ రాష్ట్ర ప్రజల ఆలోచన విదానం పూర్తిగా మర్చివేసింది. జన సేన బీజేపీ, టీడీపీ కూటమి గా ఏర్పడి విజయం సాధించిన తరువాత నీవు నేర్పిన విద్యే కదా నీరాజాక్ష అన్న చందంగా కనులు మూసి తెరిచేలోపు ఎవరు అరెస్ట్ అవుతారో ఎవరి మీద ఎన్ని కేసులు ఏ జిల్లాలో నమోదు అవుతాయో కూడా తెలియని అయోమయ స్థితిలో ఈ రాష్ట్ర ప్రజానీకం ఉన్నారు.గడిచిన అనుభవాలు అలా వీరి చేత అలా చెపిస్తున్నాయి.రాజికీయం అంటే రాజకీయాలకే పరిమితము కాకుండా వ్యక్తి పూజ,వ్యక్తిగత దూషణలు బాగా పెరిగిపోయి పవిత్రమైన రాజకీయ వ్యవస్థను పూర్తిగా డిగజార్చేస్తుంటే ఈ సమాజం ఎటు పోతుందేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేరుకే పెద్దల సభ అక్కడ జరిగే చర్చ ప్రజానీకానికి హెవగింపుగా ఉంటుందనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. రాజకీయాలలో నూతన ఒరవడి సృష్టిస్తారని చూస్తున్న యువ నాయకత్వం కు వీరేమి చూపిస్తున్నారో వారికే తెలియాలి మరి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ నేతలంతా రాజకీయాలను దిగజార్చుతున్నారా..లేక వీరే దిగజారి పోతున్నారా అన్నది ప్రశ్న గా మిగిలింది....

## ఆలస్యం చేయకుండా పేర్లు పంపండి


మొదటిపేజీ తరువాయి
ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో, ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు.పార్టీలకు అతీతంగా పథకాలు: పదవులు తీసుకున్నవారు ఎన్నికల్లో ప్రభావం చూపించాలని స్పష్టం చేశారు. తెలుగుదేశం నాయకులు ఏ స్థాయిలో కూడా వైఎస్సార్సీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదనే విషయాన్ని తాను చెప్తుంటే, వైఎస్సార్సీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరు అని వివరించిన సీఎం, వైఎస్సార్సీపీ వారిని దరిచేరనివ్వొద్దని తేల్చిచెప్పారు.3 పార్టీలను కలుపుకొని ముందుకెళ్లాలి: జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో పర్యటనల సంఖ్య పెంచాలని ఆదేశించారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. ఇన్ఛార్జ్ మంత్రులు జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలన్నారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలన్నారు. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో తమ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.బీసీలకు రూ.20 వేల సబ్సిడీ: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని సీఎం గుర్తు చేశారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలని తెలిపారు. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానమన్న చంద్రబాబు, పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలని సూచించారు. 2 కిలోవాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనంగా అందిస్తామన్నారు. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలని ఆదేశించారు.

## మంగళగిరి వాసులకు జీవితాంతం గుర్తుండిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలు: లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి
భారీ మెజారిటీతో గెలిపించిన మంగళగిరి వాసులకు జీవితాంతం గుర్తుండిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలను రాబోయే వంద రోజుల్లో ప్రారంభిస్తున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళగిరి మండలం ఎర్రబాలెంలో జైన్‌ల ఆధ్వర్యంలో నిర్మించిన భగవాన్ మహావీర్ గోశాలను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి లోకేశ్ ప్రారంభించారు. హోలీ పండుగ సందర్భంగా చిన్నారులు మంత్రి నారా లోకేశ్‌కి రంగులు పూశారు. అనంతరం మార్వాడీలు మంత్రి నారా లోకేశ్‌ను, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు.రాబోయే వంద రోజులలో మంగళగిరి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ, నిడమర్రు ఫ్లైఓవర్ పనులకు పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని మంత్రి లోకేశ్ చెప్పారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ బాధితులకు వచ్చే నెలలో అందిస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.మరోవైపు మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున స్వామివారి కల్యాణం నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణం అత్యంత వైభవంగా సాగింది. మంత్రి నారా లోకేశ్ తొలిసారి సతీసమేతంగా కళ్యాణం ఉత్సవంలో పాల్గొన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కళ్యాణం తర్వాత లోకేశ్ దంపతులు కొండపైన కొలువున్న పానకాల నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం స్వామివారి కళ్యాణ తలంబ్రాలను భక్తులకు పంచిపెట్టారు.

## అడగకుండానే వరాలిస్తాడు.. ప్రజల బాగోగులు చూసే వ్యక్తి పవన్

మొదటిపేజీ తరువాయి
పిఠాపురం ప్రజలు, జనసైనికులకు తామంతా రుణపడి ఉన్నామని అన్నారు. పిఠాపురంలో ఘన విజయం సాధిస్తాడని పవన్‌కు ముందే తెలుసని వివరించారు. పవన్ పుట్టేటప్పుడు కూడా తల్లికి నొప్పి, బాధ తెలియనివ్వలేదని నాగబాబు వ్యాఖ్యానించారు. ప్రజల బాగోగులు చూసే వ్యక్తి పవన్ కల్యాణ్ అని తెలిపారు. ఎవరైనా సరే పవన్‌లా గొప్ప వ్యక్తి కావాలి లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలని నాగబాబు సూచించారు.



అడగకుండానే వరాలిచ్చే వ్యక్తి: వచ్చే రెండు, మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్ కల్యాణ్ అని నాగబాబు కొనియాడారు. నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేవుడు అడిగితేనే వరాలిస్తాడని కానీ అడగకుండానే వరాలిచ్చే వ్యక్తి పవన్ కల్యాణ్ అని కొనియాడారు. జనసైనికుడిని అని చెప్పుకునేందుకు తాను గర్వపడుతున్నానని నాగబాబు అన్నారు. పిఠాపురంలో పవన్ విజయానికి తానే కారణమని ఎవరైనా అనుకుంటే అది వారి కర్మ అని నాగబాబు అన్నారు.

జనసేన అధినేత పవన్ కల్యాణ్ సాధించిన విజయం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదన్నారు. జనసేన 100 శాతం స్ట్రైక్ రేటుతో అద్భుతమైన విజయం సాధించడంతో పాటుగా... రాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వాలను నిలబెట్టడంలో పవన్ కల్యాణ్ వెన్నెముకగా నిలిచారని అన్నారు. ఏపీ ప్రభుత్వంలో పవన్ కల్యాణ్, జనసేన మంత్రులు తీసుకున్న శాఖలు ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు.

అదే సమయంలో పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపుపై నాగబాబు సంచలన కామెంట్స్ చేశారు. పిఠాపురంలో పవన్ కల్యాణ్ విజయానికి దోహదపడ్డామని ఎవరైనా అనుకుంటే అది వారి ఖర్మ అని అన్నారు. ‘‘పిఠాపురంలో పవన్ కల్యాణ్ మమల్ని పనిచేయమన్నారు. నాతో పాటు పలువురికి పిఠాపురంలో పనిచేసే అవకాశం ఇచ్చారు. మేము పని మొదలుపెట్టడంతోనే పవన్ గెలుపు ఖరారైందనే విషయం మాకు తెలిసింది. దీనిని మేము గొప్ప అదృష్టం తీసుకుంటున్నాం... పవన్ కల్యాణ్ గెలుస్తారనే విషయం ముందే ఆయనకు తెలుసు, పనిచేశామనే తృప్తి మాకు ఇచ్చేందుకు ఇక్కడ అపాయింట్ చేశారు. పిఠాపురంలో పవన్ కల్యాణ్ అఖండ విజయం సాధించడానికి రెండు కారణాలు ఉన్నాయి... ఒక్కటి పవన్ కల్యాణ్ అయితే, మరొకటి పిఠాపురం జనసైనికులు, పౌరులు, ఓటర్లు. వీళ్లు లేకపోతే మేము ఎంత చేసిన ఉపయోగం లేదు. మాలో ఎవరైనా, ఇంకా ఎవరైనా సరే... పవన్ కల్యాణ్ విజయానికి దోహదపడ్డామని అనుకుంటే అది వారి ఖర్మ’’ అని నాగబాబు పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్ పుట్టేటప్పుడు తమ తల్లికి నొప్పి, బాధ తెలియనివ్వలేదని నాగబాబు అన్నారు. ప్రజల బాగోగులు చూసే వ్యక్తి పవన్ కల్యాణ్ అని చెప్పారు. ‘‘కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ భాగస్వామ్యంతో జరుగుతున్న పాలన ఆవగింజలో అర వంతు మాత్రమే. ఇప్పుడు చూస్తుంది జస్ట్ టిప్ ఆఫ్ ఐస్ బర్గ్ మాత్రమే. అద్భుతమైన పరిపాలన మనకు రాబోతుంది. రాబోయే 20 ఏళ్లలో ఏపీ స్వర్ణయుగం చూడబోతుంది. ఎప్పుడో స్వాతంత్య్ర కాలంలో కొంతమంది మహానుభావులు పుట్టారు... అయితే అలాంటి వ్యక్తి ఈరోజు మనముందు ఉండటం, ఆయన దగ్గర పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నాం. రాబోయే మూడు, నాలుగు జనరేషన్‌లను మేము చూస్తున్నాం. నాకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నా నామినేషన్ కార్యక్రమానికి హాజరైన కూటమి నేతలకు కృతజ్ఞతలు. దేవుడు కూడా అడిగితేనే వరాలు ఇస్తాడు... అడగకుండానే వరాలు ఇచ్చే పవన్ కల్యాణ్‌ను ఏమనాలి..’’ అని నాగబాబు పేర్కొన్నారు.

అయితే పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపుకు జనసేనకు మాత్రమే పూర్తి క్రెడిట్‌ను ఆపాదిస్తూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఆయన ఎవరినైనా ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారా? అనే చర్చ కూడా సాగుతుంది. అయితే టీడీపీని, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మను ఉద్దేశించి నాగబాబు ఈ కామెంట్స్ చేశారని సోషల్ మీడియాలో పలువురు పోస్టులు పెడుతున్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవం - చంద్రబాబు, లోకేశ్ శుభాకాంక్షలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
జన'సేవా' నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా కొనసాగుతోన్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పార్టీ ముఖ్య నాయకులకు, జనసైనికులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌తో కలిసి ఉన్న ఫొటోను చంద్రబాబు షేర్ చేశారు. దీనికి జనసేనికుల నుంచి ప్రతిస్పందన పెద్దఎత్తున వస్తోంది.

పవన్ అన్నకు అభినందనలు: జనసేన 12వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ అన్నకు హృదయపూర్వక అభినందనలు అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. జనసేన నాయకులు, కార్మికులు అనుచరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, సామాజిక వృద్ధికి జనసేన నిబద్ధత ప్రశంసనీయమని అన్నారు. రాష్ట్ర పురోగతి, శ్రేయస్సులో జనసేన పాత్ర అందరికీ ఉజ్వల భవిష్యత్తును ప్రేరేపిస్తుందని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## వెంకటపాలెంలో శ్రీనివాస కల్యాణం... సీఎం చంద్రబాబును ఆహ్వానించిన బీఆర్ నాయుడు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు నేడు ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించారు. రేపు (మార్చి 15) అమరావతిలోని వెంకటపాలెంలో జరగనున్న శ్రీనివాస కల్యాణం కార్యక్రమానికి రావాలంటూ సీఎంను ఆహ్వానించారు.<

ఈ మేరకు ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. అంతేగాకుండా, సీఎం చంద్ర బాబుకు స్వామివారి ప్రసాదం అందజేశారు. వెంకటపాలెంలో నిర్వ హిస్తున్న శ్రీనివాస కల్యాణం ఏర్పాట్ల గురించి బీఆర్ నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లే కుం డా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఛైర్మన్ బీఆర్ నాయుడుకు, టీ టీడీ బోర్డు సభ్యులకు సూచించారు. కాగా, చంద్రబాబును కలిసిన వా రిలో టీటీడీ పాలకమండలి సభ్యులు, టీటీడీ ఈవో, జేఈవో కూడా ఉన్నారు.

## పవన్ కల్యాణ్ కు పురందేశ్వరి శుభాకాంక్షలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూటమి పార్టీల నేతలు, రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేనాని పవన్ కల్యాణ్ కు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు అని ట్వీట్ చేశారు. మరోవైపు, కాసేపటి క్రితం పవన్ కల్యాణ్ పిఠాపురంకు చేరుకున్నారు. గన్నవరం నుంచి పిఠాపురంకు ఆయన హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. కాసేపట్లో ఆయన జనసేన ఆవిర్భావ సభ వేదికకు చేరుకుంటారు. 90 నిమిషాల పాటు ఆయన ప్రసంగం కొనసాగనుంది.




## కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు ప్రజాభూమి ప్రతి నిధి
ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత విజయవాడ రూరల్ మండలం షాబాద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మైసమ్మ తల్లి అమ్మవారి కళ్యాణ మండపాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ, ప్రజలు,భక్తుల బహిరంగ ప్రయోజనాల కోసం నిర్మించిన ఈ కళ్యాణ మండపాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎమ్మెల్యే వసంత కి గ్రామపెద్దలు, స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో భక్తులు, ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



## స్వాతంత్ర్య సమర యోధుల సంస్మరణ సభ 23 న

ప్రజా భూమి పలాస:
పలాస మండలం మాకన్నపల్లి గ్రామంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమం ఈనెల 23న ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని అన్నారు ప్రజలందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరా



అక్టోబర్,



## కాకినాడ ప్రభుత్వ అంధుల పునరావాస కేంద్రంలోని దివ్యాంగుల సంయుక్త ప్రాయశ్చిత్త నిరాహార దీక్ష

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు దివ్యాంగుల చలో చిత్రాడ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కళ్లతోనే మన ప్రపంచాన్ని చూడగలము. లేదంటే మన చుట్టూ ఏం జరుగుతుందో మన వాళ్లు ఎవరో కూడా చూడలేని పరిస్థితులు ఎదురవుతాయి. కాబట్టి కళ్లు మానవులకు చాలా ముఖ్యమైనవి. అలాంటిది కళ్ళు లేక తన చుట్టూ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితిలో విభిన్న ప్రతిభావంతులు పరిస్థితి ఏమిటో..? అటువంటి విభిన్న ప్రతిభావంతులు తమకు సురక్షితమైన భవనాన్ని కేటాయించాలని కోరుతూ విభిన్న ప్రతిభావంతులు విజువల్లి చాలెంజ్ ఆన్ ఎంప్లాయిస్ యూత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కాకినాడ సాంబమూర్తి నగర్ లో తమకు కేటాయించిన భవనం అన్ని విధాల శిథిలావస్థకు చేరుకుందని, తాము ఆ బిల్డింగ్ లో అనేక ఇబ్బందులు గురవుతున్నామని వారు పేర్కొన్నారు

## వికాస ఆధ్వర్యంలో17న మెగా జాబ్ మేళా :వికాస పి.డి లచ్చారావ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ.



వికాస ఆధ్వర్యంలో17న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లువికాస పి.డి లచ్చారావ్ తెలియజేశారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో వికాస ఆఫీస్ నందు మెగా జాబ్ మేళా లో హాల్మార్క్ గ్లోబల్ టెక్నాలజీస్ ? కంపెనీలో జూనియర్ అకౌంటెంట్, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు బి.కామ్, ఎం.కామ్, ఎం.బిఎ, (సి.ఎ ఇంటర్) ఉత్తీర్ణులైన (ఫ్రెషర్స్ మరియు ఎక్స్ పీరియన్స్ వారు, టాలీ, అకౌంటింగ్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో అవగాహన ఉన్న పురుష అభ్యర్థులు అర్హులు, మెనెన్డ్ ఫార్మా లిమిటెడ్లో మెడికల్ రిప్రెజంటేటివ్, నిట్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్లో అసిస్టెంట్ మేనేజర్, ఇండో ఎం.ఐ.ఎం, హ్యూండాయ్ మోబీస్, పానాసోనిక్ కంపెనీల్లో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. అలాగే డి.యు.జి.కె.వై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పించనున్నారు.పై ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ. డిప్లొమో, డిగ్రీ అండ్ బి.టెక్ ఉత్తీర్ణులైన 35 సం॥లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.13,000 రూపాయలు నుండి రూ.35,000 రూపాయలు వరకు జీతంఇన్సెంటివ్స్, భోజనం, వసతి & రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది.ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 17వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9 గం॥లకు సర్టిఫికెట్స్ జెరాక్సతో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 7799376333, www.vikasajobs.com సంప్రదించవలెను. తెలియజేశారు ఎవరిని నమ్మి ఎటువంటి డబ్బులు ఇవ్వవలసిందిగా ఉచితంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఎవరిని నమ్మి మోసపోవద్దని తెలియజేశారు.

## డిప్యూటీ సిఎం..జనసేన అధినేత..పవన్ కళ్యాణ్ స్పందించాలి..



### కలెక్టరేట్ వద్ద 8అంశాల ఫ్లెక్సీతో సామాజిక వేత్త నిరసన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

జిల్లా మంత్రి డిప్యూటీ సి ఎం జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజాహిత వెతలపై స్పందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు 8 అంశాల ఫ్లెక్సీతో గాంధేయ మార్గంగా నిరసన శుక్రవారం చేపట్టారు. కాకినాడలో 8 గ్రామాల విలీన సమస్యలు జిల్లా కేంద్రానికి కార్పోరేషన్ ఎన్నికలు ఆర్థిక సంఘం నిధులు ముంపుకు గురవుతున్న కాకినాడ సామర్లకోట హైవే కెనాల్స్ ఉప్పుటేరు ప్రక్షాళన. అనారోగ్యకర కోనో కార్పస్ వృక్షాలు తొలగింపు జి జి హెచ్ వికేంద్రీకరణ ప్రసూతి విభాగంలో బెడ్స్ పెంపు ఉప్పాడ తీరంలో రక్షణగోడ మడఅడవుల పెంపకం సంరక్షణ సాల్ట్ భూముల్లో విమానాశ్రయం.. జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాదికి అన్యాయం జరగకుండా ఎం పి సీట్ల పెంపు పర్యటనల్లో వ్యక్తిగతం కాని వినతిపత్రాల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాటు అంశాలను కోరారు. నిజాయితీగా ప్రశ్నించే ప్రజాస్వామ్య గొంతుకలకు జవాబులు ప్రకటించాలన్నారు. జిల్లాకు ఏకైక మంత్రిగా డిప్యూటీ సి ఎం గా ప్రజాహిత వినతిపత్రాలు స్వయంగా స్వీకరించే ప్రక్రియకు పవన్ పర్యటనల్లో తగిన సమయం కేటాయించక పోవడం వలన అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి వలన ప్రజాస్వామిక వాదుల్లో తీవ్ర అసంతృప్తి వుందని పేర్కొన్నారు

## 1250 రోజులకు చేరిన జీజీహెచ్ ఆప్కోస్ ఉద్యోగుల నిరసన

### తమను విధుల్లోకి తీసుకోవాలని నిరసన...

### కూటం ప్రభుత్వంలోనైనా న్యాయం జరిగేటట్లుగా చర్యలు చేపట్టాలి....

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ ప్రభుత్వ బోధన ఆసుపత్రిలో 2018 అక్టోబరులో డి.ఎం.ఈ ఆర్డరు జీవో నెం 151 ప్రకారం చేరి 2020 ఆప్కోస్ లో కలపబడి 2021 సెప్టెంబరులో అక్రమంగా తొలగించబడిన వివిధ జిల్లాల బోధన ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ గత 1200 రోజుల నుండి కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వద్ద నిరసన ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పాత్రికేయులతో మాట్లాడుతూ తామంతా 2018 నుండి 2021 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో ఎంఎన్ఓ,ఎఫ్ఎన్ఓ, టైలర్,ఎలక్ట్రీషన్,లిఫ్ట్ ఆపరేటరుగా విధులు నిర్వహిచామని డిఎంఈ ఫోన్ ఆదేశాల మేరకు మమ్ములను కక్షపూరితంగా ఏవిధమైన సమాచారం ఇవ్వకుండా తొలగించడం జరిగిందన్నారు. మేము రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా రిట్ పిటిషన్ వేసి ఉద్యోగాలను తొలగించవద్దని స్టే ఆర్డరు ఇచ్చినా ఆర్డరు ను సైతం లెక్క చేయకుండా ప్రభుత్వ ఉన్నత అధికారులు తమపై చిన్న చూపు చుస్తున్నారని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై గత ప్రభుత్వంలో కాకినాడ జిల్లా కలెక్టరు వారిని , ప్రజా ప్రతినిధులను పలుమార్లు కలిసినా ఏవిధమైన ప్రయోజనం కనబడలేదని వాపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశించి తామంతా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ను ,జిల్లా కలెక్టరు వారిని కలిసి వినతి పత్రాలు సమర్పించామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వం తమను కక్షపూరితంగా తొలగించి హైకోర్టు ఆర్డర్లను పక్కనపెట్టి తమపై కక్ష తీర్చుకున్నారన్నారని ఈ సందర్భంగా తెలిపారు.తాము గత 1200 రోజులుగా నిరసన తెలుపుతున్న తమకు కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందే నమ్మకం తో ఉన్నామని తెలిపారు.దీనిపై కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.ఈ నిరసన ధర్నాలో కాకినాడ ప్రభుత్వ ఆప్కోస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించిన టిటిడి ఛైర్మన్, ఈవో

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

టిటిడి ఆధ్వర్యంలో సీఆర్డీఏ పరిధిలోని వేంకటపాలెంలో శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ఆహ్వానం పలుకుతూ సీఎం చంద్రబాబు నాయుడు ను టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు, టిటిడి ఈవో జె. శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకన్న చౌదరి ఆహ్వానం పత్రికను అందజేశారు. అనంతరం రాష్ట్ర హెఆర్డీ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను శ్రీనివాస కళ్యాణోత్సవంకు ఆహ్వానిస్తూ టిటిడి ఛైర్మన్, బోర్డు సభ్యులు ఆహ్వానం పత్రికను అందజేశారు. అంతకుముందు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, హెఆర్డీ, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు శ్రీవారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎం ఎస్ రాజు, నన్నపనేని సదాశివరావు, ముని కోటేశ్వరరావు, ఆర్ ఎన్ దర్శన్, ఎం.శాంతారామ్, తమ్మిసెట్టి జానకి దేవి, సుచిత్ర ఎల్లా, ఎస్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## 27,000 మంది భక్తులు శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని తిలకించేలా ఏర్పాట్లు: టిటిడి ఈవో

### ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

### శ్రీనివాస కళ్యాణోత్సవానికి 300 బస్సులు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

వేంకట పాలెంలో శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని 27000 మంది భక్తులు వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు వెల్లడించారు. శుక్రవారం ఉదయం ఆలయం ముందు ఉన్న క్యాంపు కార్యాలయంలో టిటిడి అధికారులు, జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సీఆర్డీఏ పరిధిలోని వేంకట పాలెంలో మార్చి 15 శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని టిటిడి ఈవో వెల్లడించారు.

సీఆర్డీఏ పరిధిలోని 24 గ్రామాల ప్రజలు వేంకట పాలెం చేరేందుకు వీలుగా టిటిడి దాదాపు 300 బస్సులను ఏర్పాటు చేసింది. తుళ్లూరు, తాడేపల్లి, తాడికొండ, మంగళగిరి మండలాల ప్రజలు సులువుగా కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు వీలుగా బస్సులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా విజయవాడ నుండి అమరావతికి బస్సు సౌకర్యం విరివిగా ఉన్న నేపథ్యంలో మందడం నుండి ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశారు. తద్వారా మందడం నుండి కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు బస్సు సౌకర్యం కల్పించింది. అదేవిధంగా శ్రీవేంకటేశ్వర ఆలయం, పరిసర ప్రాంతాల్లో పుష్పాలంకరణ చేసేందుకు వేగంగా పనులు జరుగుతున్నాయి. దాదాపు 4 టన్నుల ఫ్లవర్స్, 30,000 కట్ ఫ్లవర్స్, ఆలయంలో మామిడి, అరటి, టెంకాయ తోరణాలతో అలంకరించనున్నారు. శ్రీవారి కల్యాణానికి పూలమాలలు టిటిడి గార్డెన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4గం.ల నుండి 5 గం.ల వరకు చెన్నైకి చెందిన శ్రీమతి నిత్యశ్రీ మహదేవన్ గ్రూప్ ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి. సాయంత్రం5 గం.ల నుండి 6.15 గం.ల వరకు చెన్నైకి చెందిన ప్రియా సిస్టర్స్ అన్నమాచార్య సంకీర్తనలను కల్పించనున్నారు. తదనంతరం కల్యాణోత్సవంలో శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కీర్తనలను ఆలపించనున్నారు.

శ్రీనివాస కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు శ్రీవారి లడ్డు, పసుపు, కుంకుమ ప్యాకెట్, పసుపు దారం, కంకణాలు, శ్రీవారి పుస్తక ప్రసాదం, కల్యాణోత్సవం అక్షింతలు కలిపి ఒక బ్యాగ్ లో పంపిణీ చేయనున్నారు.శ్రీనివాస కల్యాణ వేదిక ప్రాంగణం ప్రాంతంలో 5వేల ఫ్లడ్ లైట్లు, 25 జనరేటర్స్, 18 ఎల్ఈడీ స్క్రీన్ లు, దశావతారాలు, శ్రీవేంకటేశ్వరుడు, శ్రీ పద్మావతీ అమ్మవార్ల కటౌట్లు, ఆలయం పరిసరాలలో 60 తోరణాలతో పాటు శ్రీవేంకటేశ్వర ఆలయంలో విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్వో హర్షవర్ధన్ రాజు, ఎస్పీ సతీష్ కుమార్, సిఈ సత్యనారాయణ, పలువురు జిల్లా అధికారులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## కాశీనాయన జ్యోతిక్షేత్రం ధ్వంసంకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

- ఇది హిందూధర్మంపై జరిగిన దాడి
- అటవీశాఖ ఈ కూల్చివేతలకు పాల్పడితే మంత్రి పవన్ మౌనం
- ఇదేనా పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ?
- పవన్ కు తెలియకుండానే అటవీశాఖ కూల్చివేతలకు పాల్పడిందా?
- పదిరోజులుగా పవన్ ఎందుకు దీనిపై స్పందించలేదు?
- సంబంధం లేని నారా లోకేష్ క్షమాపణలు చెప్పడం రాజకీయమే
- హిందూధర్మంపై జరిగిన ఈ దాడి పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం
- టీడీపీ ప్రభుత్వంలో హిందూధర్మానికి రక్షణ లేదు

: మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి

కాశీనాయన జ్యోతిక్షేత్రంలోని నిర్మాణాల ధ్వంసానికి కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వైయస్ఆర్సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో లక్షలాధి మంది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే కాశీనాయన జ్యోతిక్షేత్రంలో జరిగిన ఈ నిర్మాణాల కూల్చివేతలతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షకుడిగా చెప్పుకునే పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అటవీశాఖకు చెందిన అధికారులే ఒక హిందూ ధార్మిక, సేవా క్షేత్రంలో పెద్ద ఎత్తున కూల్చివేతలకు తెగబడటాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

నల్లమల అటవీప్రాంతంలోని కాశీనాయన జ్యోతిక్షేత్రం పవిత్రమైన ఆద్యాత్మిక కేంద్రం. రాయలసీమతో పాటు కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి కూడా నిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో కాశీనాయన క్షేత్రానికి వస్తుంటారు. ఈ క్షేత్రంపై



అటవీశాఖ అధికారులు దాడి చేసి, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ సత్రాలు, గోశాల, క్షవరశాల, అన్నదాన సత్రం, వంటశాలను ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా కూల్చివేయడం దారుణం. ఇది హిందూధర్మంపై జరిగిన దాడిగా భావిస్తున్నాం. ఇది అత్యంత దురదృష్టకరమైన ఘటన. రాష్ట్రంలో అటవీశాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ కు తెలియకుండానే అటవీశాఖ అధికారులు ఈ ధ్వంసానికి పాల్పడ్డారా? లక్షలాధి మంది హిందువులు ఈ కూల్చివేతలపై ఆవేదన వ్యక్తం చేయడం, ఈ ప్రభుత్వంపై మండిపడుతున్నా కూడా పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారు? తన శాఖలోని అధికారులు చేసిన విధ్వంసంను, హిందూధర్మంపైన దాడిని ఆయన సమర్థిస్తున్నారా? ఇదేనా

**పవన్ కళ్యాణ్‌కు హిందూధర్మంపై ఉన్న నిజమైన గౌరవం?**

**- రాజకీయం కోసమే మంత్రుల క్షమాపణలు**

రాష్ట్రంలో ఏం జరిగినా తక్షణం తెలుసుకునే సాంకేతికత ఉందని గొప్పగా చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబుకు కాశీనాయన క్షేత్రంను అటవీశాఖ అధికారులే ధ్వంసం చేస్తుంటే సమాచారం లేదని తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. హిందువుల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహంను చూసి మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ సాక్షిగా క్షమాపణలు చెప్పడమే కాదు, తన సొంత ఖర్చుతో తిరిగి ఆ నిర్మాణాలను చేపడతామని చెప్పడం రాజకీయం కాదా? అటవీశాఖకు చెందిన మంత్రి పవన్ కళ్యాణ్ మౌనంగా ఉంటే, సంబంధం లేని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించడంను ఎలా అర్థం చేసుకోవాలి? తిరుపతిలో వైకుంఠ ఏకాదశి కోసం జరిగిన ఏర్పాట్లలో తొక్కిసలాట జరిగి ఆరుగురు మృతి చెందాగానే అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ హడావుడి సంఘటనా స్థలంకు వెళ్ళి క్షమాపణలు చెప్పారు. మరి తన శాఖ పరిధిలోనే అధికారులు ఒక హిందూ ఆధ్యాత్మిక, సేవా క్షేత్రంలో నిర్మాణాల కూల్చివేతలకు పాల్పడితే ఎందుకు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పకుండా ముఖం చాటేశారు? ఇలా రాజకీయాల కోసం ప్రతిసారీ క్షమాపణలు చెబుతున్న కూటమి ప్రభుత్వంలోని మంత్రులను ఈ రాష్ట్రంలోని హిందువులు ఎందుకు క్షమించాలి? వీరి ప్రభుత్వంలోనే మౌనంగా ప్రేక్షక పాత్ర పోషిస్తున్న బీజేపీని ఎందుకు క్షమించాలి?

**- 13 హెక్టార్లను మినహాయించాలని ఆనాడే వైయస్ జగన్ లేఖ**

నల్లమల రిజర్వ్‌ఫారెస్ట్ పరిధిలో కాశీనాయన క్షేత్రంలో ఉన్న 13 హెక్టార్లను రిజర్వ్ ఫారెస్ట్ నుంచి మినహాయించాలని వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో సీఎం వైయస్ జగన్ 18.08.2023న కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేష్ యాదవ్ కి ఒక లేఖ రాశారు. జ్యోతిక్షేత్రంకు ఉన్న పవిత్రత, సేవా కార్యక్రమాల నిర్వహణను, హిందూధర్మం కోసం చేస్తున్న కృషిని పరిగణలోకి తీసుకుని ఈ భూములను మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. నిజంగా ఈ భూములు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్నాయన్నదే అభ్యంతరం అయితే దాని మినహాయింపునకు గతంలో వైయస్ జగన్ చేసినట్లుగానే కేంద్రంపై వత్తిడి తీసుకువచ్చే కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ ఎందుకు చేయలేదు? అంటే ఆయనకు దీనిపైన ఆసక్తి లేదని అర్థం చేసుకోవాలా? టీడీపీ హయాంలో విజయవాడలో 42 ఆలయాలను కూల్చివేశారు. గోదావరి పుష్కరాల్లో 28 మంది చంద్రబాబు ప్రచార యావకు చనిపోయారు. తిరుమలలో వెయ్యికాళ్ళ మంటపాన్ని కూల్చివేశారు. సదావర్తి సత్రం భూములను స్వాహా చేశారు. చివరికి రామతీర్థంలో రాముడి తలను నరికిన వ్యక్తికి సీఎం చంద్రబాబు సహాయ నిధి నుంచి రూ.5 లక్షలు ఇచ్చారు. అలాంటి పార్టీల కూటమి నేడు హిందూధర్మంపై మాట్లాడటం విడ్డూరంగా ఉంద"ని మల్లాది విష్ణు అన్నారు.

## వైయస్ జగన్ తీసుకువచ్చిన సంస్కరణలకు తూట్లు

### - ప్రభుత్వ రంగంలో విద్యాప్రమాణాలకు తిలోదకాలు

### - యూనివర్సిటీలను రాజకీయమయం చేస్తున్నారు

### మాజీ మంత్రి మేరుగు నాగార్జున

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

కూటమి పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతోందని, మంత్రి నారా లోకేష్ ఈ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారంటూ వైయస్ఆర్సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు మొత్తం రాజకీయ జీవితంలో ఏనాడు విద్య పట్ల సానకూల దృక్పథంతో వ్యవహరించలేదని మండిపడ్డారు. స్వాతంత్రం వచ్చిన తరువాత తొలిసారిగా రాష్ట్రంలో విప్లవాత్మకమైన సంస్కరణలను వైయస్ జగన్ గారు తీసుకువస్తే వాటిని కూడా సమూలంగా నాశనం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అసమర్థత వల్ల మొత్తం వ్యవస్థే దెబ్బతింటోంది. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. వైయస్సార్సీపీ హయాంలో ప్రవేశపెట్టిన ఇంగ్లిష్ మీడియం, ఐబీ, సీబీఎస్ఈ సిలబస్, బైలింగ్వల్ టెక్ట్స్ బుక్స్, డిజిటల్ క్లాస్ రూమ్‌ల విధానం, టోఫెల్ శిక్షణ, ట్యాబ్‌ల పంపిణీ, సబ్జెక్టు టీచర్ కాన్సెప్ట్ ఇలా ప్రతి దాన్నీ పనికట్టుకుని నాశనం చేయడంలో నారా లోకేష్ ముందంజలో ఉన్నాడు. సీఎంగా వైయస్ జగన్ గారు చదువులు ప్రోత్సహించడానికి అమలు చేసిన అమ్మ ఒడి పథకంను కూడా నీరుగారుస్తున్న ఘనుడు నారా లోకేష్. గత ఐదేళ్ల జగన్ విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలు తీసుకొస్తే వాటిని నామరూపాలు లేకుండా చేస్తున్న ఘనత ఖచ్చితంగా మంత్రి నారా లోకేష్‌దే.

**- అప్పడాల మీద కూడా చంద్రబాబు ఫొటోలే**

చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నా, తన పాలనలో ఏనాడూ విద్యావ్యవస్థను పట్టించుకున్న పాపాన పోలేదు. గతంలో ఏనాడూ ఒక జత యూనిఫాం, బూట్లు కూడా పిల్లలకు ఉచితంగా ఇచ్చింది లేదు. ప్రఖ్యాత స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో చదివానని గొప్పలు చెప్పుకోవడం మినహా పేద విద్యార్థుల చదువుల కోసం రెండోసారి మంత్రిగా పనిచేస్తున్న లోకేష్ ఏనాడూ ఆలోచించలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏనాడూ తన ఫొటోలు ప్రచారం కోసం వేసుకోనట్టు, వైయస్ జగన్ మాత్రమే అలా చేశారంటూ లోకేష్ మాట్లాడటం సిగ్గుచేటు. చంద్రన్న కానుకల పేరుతో పేదలకు ఇచ్చిన నాసిరకం బెల్లం, పురుగులు పట్టిన గోధుమ పిండి ప్యాకెట్ల మీద, మహిళలకు పంపిణీ చేసిన కుట్టు మిషన్లు, విద్యార్థులకు పంపిణీ చేసిన సైకిళ్లకు, ఆఖరుకి అప్పడాల మీద కూడా ఫొటోలు వేసుకున్న చరిత్ర చంద్రబాబుది. ఇదికాకుండా బెంచీలు, వాటర్ ట్యాంకులు, ఆఖరుకి శ్మశానాలను కూడా వదలకుండా పసుపు రంగులేసుకున్న చరిత్రను లోకేష్ మరిచిపోవడం విడ్డూరం. విద్యావ్యవస్థను నాశనం చేసిందే కాకుండా, సంస్కరణలు తీసుకొచ్చిన జగన్ ని నెల తక్కువ బాలుడు అంటూ లోకేష్ పక్కనే కూర్చుని రన్నింగ్ కామెంట్రీ చేసిన అచ్చెన్నాయుడు ఏమైనా నెల ఎక్కువతో పుట్టాడా?

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### - ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

### - 6వ రోడ్డులో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

ప్రజాభూమి, అనంతపురము



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు ఓంకార్ రెడ్డి ఆధ్వర్యంలో 6వ రోడ్డులో ఉన్న మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు స్వాగతం పలికారు. ముందుగా మసీదులో ఉపవాస దీక్ష విరమణ ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. మసీదుకు కావలసిన వంట సామాగ్రిని టిడిపి నాయకుడు ఓంకార్ రెడ్డి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతుల మీదుగా మసీదు నిర్వాహకులకు అందజేశారు. అక్కడే ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు. అనంతరం టిడిపి నాయకుడు దాదు ఆధ్వర్యంలో బళ్లారి బైపాస్ లోని ఆటో హబ్ నందు రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి ఆ తర్వాత ఫలహారాలు అందజేసి దీక్షలు విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అల్లాహ్ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా క్రమ శిక్షణ ఏర్పడుతుందన్నారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. నగరంలో ముస్లింల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు.

ప్రజాభూమి
ఏలూరు

# పూలరతమ్మ తల్లికి కుంకుమ పూజలు

ప్రజా భూమి, కామవరపుకోట



కామవరపుకోట మండలం మంకిన పల్లి వద్ద ఉన్న పూలరత్తమ్మ అమ్మవారి ఆలయం వార్షికోత్సవాన్ని నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా చేస్తున్న ఉత్సవాలు శుక్రవారం నాటితో ముగిశాయి అమ్మవారిని విశేషంగా అలంకరించారు.శుక్రవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు .ఆలయ నిర్వహకులు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు..

## శ్రీ మావుళ్ళమ్మ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా చండీ యాగం.



ప్రజా భూమి భీమవరం

శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయములో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు వేద పండితులు చండి హెూమం నిర్వహించినారు .80 మంది దంపతులు ఈ హెూమం లో పాల్గొన్నారని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి తెలిపారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించిన రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ బోర్లు ఏర్పాటుతో సంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు



ప్రజాభూమి, వేలేరుపాడు

వేసవి లో ప్రజలకు మంచి నీటి సమస్య రాకుండా చూడాలని ఉద్దేశంతో గ్రామాలలో సర్పంచ్ పిట్టా ప్రసాద్ స్వరవతో హ్యాండ్ బోర్లు ఏర్పాటు చేయడం వలన ఆయా గ్రామాల ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగారామవరం పంచాయతీలో జీడిగింపు, రామవరం గ్రామాలకు మంచినీళ్ల అందించే పెద్ద వాగు నుండి వాటర్ సప్లయ్ అయేది, అయితే పెద్ద వాగు ప్రాజెక్టు వరదలు కారణంగా తెగిపోవడం వలన .వాగు లో వాటర్ లేవల్ పడిపోయింది .పాయింట్ గంట మాత్రమే నిళ్ళు వస్తున్నాయి, కాబట్టి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిసి, ము%శీ%దు జాగ్రత్తగా రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ స్పందించి అధికారులతో మాట్లాడి, శుక్రవారం రామవరం, జీడి గుంపు గ్రామాలలో బోర్లు దింపించడం జరిగింది . అలాగే రాబోయే ఎండాకాలంలో నిళ్ళు కోసం నా పంచాయతీలో ప్రజలు ఇబ్బంది పడకుండా చూస్తానాని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మడివి కామయ్య ,వార్డు నెంబర్లు బంధం అర్జున్, బంధం జ్యోతి, మడకం వెంకటేశ్వరరావు, నాయకులు మడకం విజయ్, బంధం నాగేశ్వరావు, మడకం వాసు ఉన్నారు.

## దొరమామిడిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం.




ప్రజాభూమి,బుట్టాయగూడెం.

మండలంలోని దొరమామిడి లో రెడ్డి సూర్య సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హెల్ప్ ఏజ్ ఇండియా వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ నేత్రవైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 35 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందించారు. మరో 15 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ సందర్భంగా రెడ్డి సూర్య సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శంకరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా ఆర్గనైజేషన్ ద్వారా సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చినబాబు, పాస్టర్ పాల్, నిరీక్షణ బషీర్ పౌల్, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ పురంలో ఘనంగా హెూలీ పండుగ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలో హెూలీ పండుగను గ్రామ గ్రామాన వీధి వీధిలో శుక్రవారం హెూలీ పండుగను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నా, పెద్దా ముఖ్యంగా యువత ఒకరిమీద ఒకరు రంగులు వేసుకొని, చెడును పారద్రోలి మంచిని స్వాగతిస్తూ ఈ హెూలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. హెూలీ అనేది రంగులు, ప్రేమ మరియు వసంతాల పండుగగా ప్రసిద్ధి. ముఖ్యమైన హిందూ పండుగ ఇది, రాధా మరియు కృష్ణ దేవతల యొక్క శాశ్వతమైన మరియు దైవిక ప్రేమను జరుపుకుంటుంది. ఈ రోజు చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుంది. ఇది హిరణ్యకశికుని పై నరసింహునిగా విష్ణువు సాధించిన విజయాన్ని కూడా గుర్తుచేస్తుంది ఈ హెూలీ పండుగ. మొత్తం మీద హెూలీ పండుగను మండల ప్రజలు సంతోషభరితంగా రంగులు చల్లుకొని జరుపుకున్నారు.

## పిఠాపురం సభకు భారీగా కదలిన జనసైనికులు

ప్రజాభూమి ,వేలేరుపాడు



జనసేన 12వ ఆవిర్భావ సభకు వేలేరుపాడు మండలం నుండి జనసైనికులు శుక్రవారం ఉదయం భారీగా తరలి వెళ్లారు.వేలేరుపాడు మండలం లోని కోయిదా, కట్కూరు, తాట్కూరుగొమ్ము, రేపాకగొమ్ము, నార్లవరం, మేడేపల్లి, రామవరం పంచాయతీల నుండి పెద్ద ఎత్తున మేచినేని, సంజయ్ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు, మండలం నుండి ర్యాలీగా తరలి వెళ్లారు,ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, 2014 పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు ఎన్నో ఒడి దుడుకులను తట్టుకుని, ఎన్నో కష్టాలని ఎదుర్కొని జనసేన పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్ట పడ్డామని ,చివరకు విజయం సాధించి 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి, బాలరాజు పిలుపు మేరకు నేడు పిఠాపురం సభకు వెళ్తున్నాం అని ,ఈ సందర్భంగా తెలియజేసారు. బీజేపీ మండల అధ్యక్షులు ఓలేటి, బాలకృష్ణ మాట్లాడుతూ, జనసేన ఆవిర్భావ దినోత్సవం అనేది జనసైనికులకు ఒక పండుగ వంటిదని, కూటమి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మరెన్నో విజయాలను సాధించాలని, ఇలాంటి ఆవిర్భావ సభలు మరెన్నో జరుపుకోవాలని ప్రతి ఒక్క జనసేన నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుడియం, భాను,కార్యదర్శులు వంశీ, సాయి, కౌశిక్, కిరణ్, శ్రీను,, సంయుక్త కార్యదర్శులు బద్దుల, శివరామ్, చంటి, బంధం, వీరాస్వామి, మరియు జనసేన నాయకులు , ప్రవీణ్, పండు, మనోజ్, వనతయ్య, మల్లయ్య,మొదలైన వారు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గుబ్బల మంగమ్మ జాతర మహెూత్సవాలు

ప్రజాభూమి,బుట్టాయగూడెం





మండలంలోని సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో కొండ కోనల్లో కొలువై ఉన్న ఆదివాసీల ఆరాధ్య దైవం శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి జాతర మహెూత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కామవరం పీఠాధిపతి వర్సా పుల్లారావు సూచన మేరకు మూడేళ్ల తర్వాత అమ్మవారి జాతరను నిర్వహిస్తున్నారు. ఈ జాతర మహెూత్సవాలకు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు హాజరై, శ్రీ గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు అమ్మవారిని దర్శించుకుని, పూజలు జరిపించారు. గుబ్బల మంగమ్మ జాతర సందర్భంగా శుక్రవారం ఉదయం పీఠాధిపతి పుల్లారావు ఆధ్వర్యంలో అమ్మవారికి గిరిజన సంప్రదాయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులు పాల్గొన్నారు, జాతర సందర్భంగా గిరిజనులు కొమ్ము నృత్యాలు, గిరిజన సంప్రదాయ ఆటపాటలతో సందడి చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యి, అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు, ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వితరణ, జరిపించారు.

## దుర్గమ్మ తల్లి శతసంవత్సర వార్షిక మహెూత్సవాలు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పశ్చిమ ఏజెన్సీలో అతిపెద్ద రెడ్డి గణపవరం శ్రీ విశ్వేశ్వర అన్నపూర్ణ కనకదుర్గమ్మ అమ్మవారి శత సంవత్సర వార్షిక మహెూత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా శుక్రవారం ఉదయం 4 గంటలకు శ్రీ విఘ్నేశ్వరపూజ,అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఐదు గంటలకు ఆలయ కమిటీ వారిచే స్వామివారికి అమ్మవార్లకు నూతన వస్త్ర సమర్పణ చేశారు. అనంతరం కలశ స్థాపన, గోపూజ, ధ్వజారోహణ, స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన జరిపించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు హాజరయ్యారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజాధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. రెడ్డి గణపవరం కు చెందిన గన్నిన సూర్యచంద్రరావు, మరి కొంతమంది ఆధ్వర్యంలో తీర్థ మహెూత్సవాలకు హాజరైన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

బుట్టాయిగూడెం ఎస్సై దుర్గ మహేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి, శాంతి భద్రతల పరిరక్షణ చేపట్టారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లను చేశారు.

## శ్రీరామచంద్రుడే పెండ్లికొడుకు శిరులోలికే సీతమ్మే పెళ్ళికూతురు



ప్రజాభూమి, వి.ఆర్.పురం

శ్రీరామచంద్రుడే పెండ్లి కొడుకు, శిరులోలికే సీతమ్మే పెళ్ళికూతురు, అందాల రాముని పెళ్లి కుమారునిగా, అపురూప జానకిని పెళ్లికూతురుగా చేసిన శుభదినం ఈరోజు. మండలంలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శబరీ గోదావరి సంఘము తీరంలో శ్రీరామగిరి గ్రామం వద్ద గల కొండపైన వెలసియున్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్ద, శుక్రవారం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజున, శాస్త్రోత్తంగా ఆలయ ప్రధాన అర్చకులు సౌమ్యత్రి పురుషోత్తమాచార్యులు ఆధ్వర్యంలో శ్రీరామచంద్రస్వామిని పెళ్ళికొడుకు గా, సీతమ్మ తల్లిని పెళ్లికూతురును చేశారు. అనంతరం అందాల రామునికి, అపురూప జానకి లకు వసంతోత్సవాన్ని, డోలోత్సవాన్ని, ఉయ్యాల సేవ తదితర కార్యక్రమాలను భక్తుల హర్షద్వానాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు మహెూత్సవం సందర్భంగా మండలంలోని భక్తజనులు అందరూ వేకుజామున శబరి గోదావరి సంఘము తీరంలో పవిత్ర స్నానాలు



ఆచరించి శ్రీరామగిరి గ్రామంలోని రాములవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, అనంతరం ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధాన అర్చకులు దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ భక్తుల రామ నామ స్మరణల మధ్య అంగరంగ వైభవంగా రామయ్యను పెళ్ళికొడుకు గాను, సీతమ్మను పెళ్లికూతురు గారు చేసి ఈ కార్యక్రమాన్ని కన్నుల పండువగ నిర్వహించారు. ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సౌమితి పురుషోత్తమా చార్యులు మాట్లాడుతూ శ్రీరామచంద్ర స్వామిని పెళ్ళికొడుకు గాను, సీతమ్మ తల్లి కూతురు గాను చేయటం పూర్వకాలం నుండి వస్తున్న ఆచారం అని, ఇదే రోజును హెూలీ పండుగగా కూడా జనులు జరుపుకుంటూ ఉంటారని, ఈరోజు పెళ్లి కొడుకు పెళ్లి కూతుర్ని చేసి పెళ్లి పనులను ప్రారంభిస్తారని, పసుపు దంచుడు, పందిరి రాటలు వేయటం, ఆలయానికి వెల్లలు వేయటం తదితర కార్యక్రమాలను ఈరోజునే చేస్తామని ఆయన తెలిపారు.

## ఇది పరీక్షల కాలం... ఆత్మవిశ్వాసం.. మనోనిబ్బరంతో సాగాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



పరీక్షల కాలం వచ్చేసింది. పరీక్షలు రాయవలసిన రోజులు దగ్గర పడేకొద్దీ ఫెయిల్ అవుతామేమో, మార్కులు తక్కువ గా వస్తాయేమో అని విద్యార్థులు తెగ భయపడిపోతుం టారు. పరీక్షలంటే కలిగే భయాన్ని విద్యార్థుల నుంచి తొలగించాలి. అప్పుడే పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాస్తారు. భవిష్యత్తులో అనుకున్నది సాధిస్తారు. కాబట్టి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో ప్రతికూల ఆలోచనలు రాకుండా ఆత్మవిశ్వాసం కలిగే నాలుగు మాటలు మాట్లాడాలి. విద్యార్థులను మొదట ప్రతి విషయాన్ని సానుకూల దృక్పథంతో ఆలోచించేలా తయారు చేయా లి. విద్యార్థి తనకు తానే సలహాలు ఇచ్చుకోవాలి. పరీక్షలన్నీ పూర్తిగా అయ్యేదాక సినిమాల కు, టీవీలకు దూరంగా ఉండాలి. ఇతరుల కంటే నేను తక్కువ అనే ఆలోచన మనసులోకి రానివ్వకూడదు. ఎంత కష్టమైనా ఇష్టంగా భరించడం నేర్చుకోవాలి. సంకల్పబలం మనలో గట్టిగా ఉన్నప్పుడే విజయం సాధించగలుగుతాం. అందుకోసం విద్యార్థులు పుస్తకాలు చదివేటప్పుడు ఏకాగ్రత కలిగే చోటు ఎంచుకోవాలి. సమయం. వాతావరణం కూడా సహక రించేవిగా ఉండాలి. మనసు పెట్టి చదవడానికి బయటి నుంచి ఎలాంటి ఆటంకాలు రాకుండా చూసుకోవాలి. ఆత్మస్థైర్యంతో చదివితే అనుకున్న దానికన్నా ఎక్కువ మార్కులు వస్తాయి.

పిల్లల మనస్తత్వాన్ని బట్టి మనస్తాపానికి గురయ్యే సందర్భాలను, పరిస్థితులను, చర్చలను వారి చుట్టూ కల్పించకూడదు. ఇతర పిల్లలతో పదేపదే పోల్చకూడదు. దానివల్ల పిల్లల్లో ఆత్మన్యూనతా భావం ఏర్పడు తుంది. ఇలా కాకుండా వాళ్లను సానుకూలంగా ప్రోత్సహించాలి. పేపరు ఎలా ఉంటుందో భయపడొద్దు. సాధారణ స్టూడెంటును దృష్టిలో ఉంచుకుని ప్రశ్నాపత్రాన్ని తయారు చేస్తారని గుర్తుంచుకోవాలి. పరీక్షల సమయంలో వీలయినంత వరకు మాంసాహారాన్ని, నూనె వంటకాలను భుజించకపోవడం మంచిది. ఎక్కువసేపు మేలుకోకూడదు. దీనివల్ల చదువుకున్నది గుర్తుకురావడానికి అవరోధం ఏర్పడవచ్చు. పరీక్షకు కనీసం 2 గంటల ముందే చదవడ 0 ఆపేసి ప్రశాంతంగా ఉండడం మంచిది. అలా చేయని పక్షంలో ఏకాగ్రత తక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. పరీక్షాకేంద్రంలో కనీసం అరగంట ముందు కూర్చుని శ్వాసను బాగా పీల్చి వదులుతూ ప్రశాంతంగా ఉండాలి. ప్రశ్నాపత్రం ఇచ్చిన వెంటనే గాబరా పడకుండా స్పష్టంగా 2,3 సార్లు పేపరు చదవాలి. తెలిసిన వాటికి ఎక్కువ సమయం వృధా చెయ్యకుండా అన్ని ప్రశ్నలకూ ఉన్నసమయాన్ని కేటాయించాలి. ప్రతి సబ్జెక్టును ఎప్పటికప్పుడు మళ్లీ మళ్లీ చదువుతుండాలి. టైమ్ మేనేజ్మెంటును అలవర్చుకోవాలి. పరీక్షలకు కావలసిన వస్తువులను ముందు రోజే సమకూర్చుకో వాలి. పరీక్ష హాలుకు అరగంట ముందే చేరాలి. తల్లిదండ్రులు గుర్తుంచుకోవాల్సిన విషయాలు ఏమిటంటే. మాటిమాటికీ ఎక్కువ మార్కులు రావాలని టార్గెట్ ట్టి గుర్తు చేయకూడదు. మేం మా ఆర్థిక స్థోమతకు మించి మీ కోసం ఖర్చుపెట్టామని, కాబట్టి మంచి మార్కులు వచ్చి తీరాలని, నలుగురిలో మా పరువు నిలపాలనీ లాంటి మాటలు పిల్లలతో చెప్పకూడదు. దానివల్ల పిల్లల్లో చదివేటప్పుడు ధ్యాస లోపిస్తుంది పిల్లలు చదివేటప్పుడు వాళ్లకు కష్టతరమైన సబ్జెక్టులను గమనించి వాటికి కాస్త ఎక్కువ సమయం కేటాయించాలి. తోటి విద్యార్థులతో చర్చిస్తే బాగా గుర్తుండే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా పరీక్షల సమయంలో తోటి విద్యార్థులతో పోల్చుకోకూడదు, వారి కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకుంటానో లేదో అనే ఒత్తిడితో ఇంకా వెనుకబడే అవకాశం ఉంటుంది. ప్రతి అరగంటకోసారి కళ్లుమూసుకుని అయిదు నిమిషాలు రెస్టు తీసుకోవాలి. చదివే సబ్జెక్టు ఓ పద్ధతిగా చదవాలి. అలా చేయలేకపోతే ఏకాగ్రత అంత తొందరగా కుదరదు.చాలా మంది విద్యార్థులు పరీక్షల కోసమే చదువుతూ కంఠస్తం చేసి, ఆ పరీక్ష కాస్తా పూర్తయ్యాక వాటిని మరచిపోతుంటారు. అధ్యయనాన్ని కేవలం పరీక్షలకే పరిమితం చేయకూడదు. ఇవాళ చదువుకున్న విషయాన్ని మెదడులో భద్రపరచుకుంటే అది తర్వాత బాగా ఉపయోగ పడవచ్చు. ఎంతసేపు చదివాం అన్నది ముఖ్యం కాదు, ఎంత అర్థం చేసుకున్నామన్నది ముఖ్యం. కొంతమంది విద్యార్థులు రాత్రులు మెలకువగా ఉండి టీలు తాగుతూ చదువుతుంటారు. ఆషామాషీగా చదివే విద్యార్థుల కంటే ప్రణాళిక ప్రకారం తక్కువ సమయం చదివేవారే ఎక్కువ మార్కులు తెచ్చుకుంటారు. చదువు మీద అంకిత భావం, నిజాయితీ, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, క్రమశిక్షణ చాలా అవసరం. అనవసర విషయాల మీద ఆలోచన మీద చర్చ పెట్టి మానసిక శక్తిని వృథా చేసుకోకూడదు. ప్రతి పాఠం చదివిన తర్వాత దాన్ని సంక్షిప్తంగా ఒక చోట రాసుకోవాలి. దీనివల్ల ముఖ్యమైన విషయాలు గుర్తుంటాయి. ఎంత అవసరమో అంతే చదవండి. ఆసక్తి ఉన్న సబ్జెక్టుపై కాకుండా ఆసక్తి లేని సబ్జెక్టుపై ముందే దృష్టి కేంద్రీకరించండి.

## ఏలేశ్వరంలో హ్యాపీ హోలీ పండుగ జరుపుకున్న చిన్నారులు, ఇతర రాష్ట్రాల వాసులు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



మానవుల్లో ల్లో కామాన్ని అంతం చేసే పండుగల్లో ఒకటైన రంగులు పండుగ అయిన హోలీని ఏలేశ్వరంలో చిన్నారులు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. దేశమంతటా రంగుల పండుగా గుర్తించి నిర్వహిస్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది. హోలీ పండుగను చిన్నారులతో పాటు పెద్దలు కూడా ఈ రంగుల పండగలో పాల్గొన్నారు. తమ జీవితాల్లో నుంచి కామాన్ని అంతం చేసే విధంగా దేవుని ప్రార్థిస్తూ చిన్నారుల నుండి పెద్దల వరకు హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. దేశమంతా ప్రజలు హ్యాపీ హోలీ పండుగను ఘనంగా జరుపుకునేందుకు జాతీయ సెలవు దినం గా ప్రకటించగా ఆ పండగ యొక్క ప్రాముఖ్యతను గుర్తుకు చేసుకుంటూ చిన్నారుల నుండి పెద్దల వరకు డాన్సులతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొని సరదాగా సాంప్రదాయంగా నిర్వహించుకున్నారు. ఈ పండగ దినాన్ని పురస్కరించుకొని రాజస్థాన్ గుజరాత్ ఢిల్లీ బెంగాల్ బీహార్ వంటి ఇతర ప్రాంతాల నుండి వ్యాపారం నిమిత్తం ఏలేశ్వరం వచ్చిన వారు ఈ పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. హ్యాపీ హోలీ సందర్భంగా గ్రామ ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ సర్పంచ్ కొంగన కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం రౌతుపాలెం గ్రామం లో సర్పంచ్ ఆధ్వర్యంలో కాకినాడ సూర్య గ్లోబల్ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. సర్పంచ్ కుమార్ స్వామి మాట్లాడుతూ గ్రామం లో ఎంతో మంది వృద్ధులు, పిల్లలు అనారోగ్యం తో ఉన్న ఆసుపత్రి కి వెళ్లి చూపించుకోలేని ఎంతోమంది పెదకుటుంబాలకు అండగా ఉండాలనే స్వదుద్దేశం తో ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించామని, ఇలా మారుమూల గ్రామాలలో ఇలాంటి మెడికల్ క్యాంప్ లు నిర్వహించడం వల్ల ఆరోగ్యం పై అవగాహనా ఏర్పడుతుందని, ఇలాంటి కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా చేయాలన్నదే మా ఉద్దేశం అన్నారు. గ్రామం లో ఉన్న ప్రతి ఒక్కరు వచ్చి ఈ మెడికల్ క్యాంప్ ను వినియోగించుకున్నారు అన్నారు. ఈ మెడికల్ క్యాంప్ లో బిపి, షుగర్, ఈసీజీ వంటి టెస్టులు ఉచితంగా చేసి మందులు కూడా ఇవ్వడం జరిగింది అన్నారు. మా గ్రామానికి వచ్చి ఇంతటి సేవని అందించిన సూర్య గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారికీ ధన్యవాదములు తెలుపుతున్నం అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ నిమ్మల రాంబాబు, నిమ్మల పద్మరాజు, కోలా వీర్రాజు, కుండల శ్రీను, సిరిబ్రోలు ఏసుబాబు, ఉమ్మిడి బాబ్జి, కొర్ని ప్రకాష్, బేనుకం సాయి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అదిత్యాలో సి పి ఆర్ పై అవగాహన కార్యక్రమం




ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల యొక్క ఎన్ ఎస్ ఎస్ యూనిట్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సి పి ఆర్) అవగాహన కోసం బేసిక్ లైఫ్ సపోర్ట్ ఈవెంట్‌ను నిర్వహించారు. దీనిని ఫ్రెష్‌మెన్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ డీన్ డాక్టర్ వనతి ప్రారంభించారు. విద్యార్థులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా అపోలో షైన్ కు చెందిన డాక్టర్ గనిశెట్టి ఉమాశంకర్ పాల్గొని అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు సీపీఆర్ ప్రాముఖ్యతను వివరించారు. అనుసరించాల్సిన మెలకువలను ప్రదర్శనలతో సవివరంగా వివరించారు. వివిధ ప్రథమ చికిత్స పద్ధతుల గురించి కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ వీరాంజనేయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

## నేతి గోపాలకృష్ణ మృతికి సంతాపం రక్తం చేసిన సామాజిక వేత్తదుసర్లపూడి రమణ రాజు


ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ నగర గణేశ ఉత్సవ సమితి వ్యవస్థాపక నిర్వహణలో 1989 నుండి క్రియాశీలకంగా ప్రత్యక్ష భూమిక వహించిన నగర ప్రముఖుడు నేతి గోపాలకృష్ణ స్వర్గస్తులవ్వడం విచారకరమని సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు శుక్రవారం సంతాపం ప్రకటించారు. గత అయిదేళ్లుగా అనారోగ్యంతో వుండడం వలన హైదరాబాదులో కుటుంబ సభ్యుల వద్ద వుంటున్నారు. శుక్రవారం సాయంత్రం ప్రయివేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల రమణరాజు సంతాపం తెలియజేస్తూ ఆయన పవిత్రఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. నేతి గోపాలకృష్ణ పూర్వ బిజెపి క్రియాశీలక కార్యనిర్వహణలో మూడున్నర దశాబ్దాల పాటు సుపరిచితులుగా వున్నారు. ప్రధానంగా ఉమ్మడి ఎపి లో రాష్ట్ర స్థాయి షాప్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో విస్తృతంగా సేవలందించారు. రాజకీయంగా సామాజికంగా ఆధ్యాత్మికంగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి అక్రమ సంపాదనలకు స్వార్థ రాజకీయాలకు అవాంచనీయ ఘటనల కు కొమ్ము కాయకుండా నిస్వార్థ సేవకు ప్రతీక గా నిలిచిన నేతి గోపాల కృష్ణ మృతికి నగరం లోని పలు రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు వ్యాపార వాణిజ్య ప్రముఖులు మాజీ మేయర్లు పూర్వ కౌన్సిలర్లు మాజీ కార్పోరేటర్లు నగర గణేశ ఉత్సవ సమితి పదాధికారులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## జనసేన అవిర్భావ దినోత్సవం వేడుకను తిలకించేందుకు అమలాపురం లో ఎల్ ఇడి స్క్రీన్

ప్రజాభూమి అమలాపురం




పిఠాపురం లో జరుగుతున్న జనసేన అవిర్భావ దినోత్సవం వేడుక లైవ్ ను అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసులు వీక్షించేందుకు అనువుగా గడియార స్థంభం సెంటర్ లో శుక్రవారం ఎల్ ఇడి స్క్రీన్ ఏర్పాటు చేసారు. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ఈ సెంటర్ లో వేడు కను వీక్షించేందుకు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సిబ్బంది కొరత వలన పూర్తి స్థాయిలో సేవలందించ లేకపోతున్నాం

ప్రజా భూమి గండేపల్లి .







స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ రాజమహేంద్రవరం మాడ్యూల్ తుని రీజియన్ రీజనల్ కమిటీ సమావేశం శుక్రవారం గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామ శివారు పరిణయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. తుని రీజియన్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్బిఐ ఎస్ యూఏసి, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్, నేషనల్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ జనరల్ సెక్రటరీ, యునైటెడ్ ఫార్మ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ కన్వీనర్ కామ్రేడ్ ఎల్ చంద్రశేఖర్, గౌరవ అతిథిగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ప్రెసిడెంట్ ఆర్ నరేంద్ర కుమార్ మరియు రాజమహేంద్రవరం మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ పేరి శాస్త్రి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి పాపారావు, ఏజిఎస్ కే శ్రీనివాసరావు, ఎజిఎస్ జెఎస్ చంద్రశేఖర్, తుని రీజియన్ అధ్యక్షులు ఎల్ విజయబాబు హాజరయ్యారు. ముందుగా ఆదిత్య ఆసుపత్రి నుంచి ముఖ్య అతిథులను కామ్రేడ్స్ ర్యాలీగా నినాదాలు చేసుకుంటూ తీన్మార్ డప్పులు, బాణాసంచా పేలుళ్ల మధ్య ఫంక్షన్ హాలుకు తీసుకువచ్చారు. జెండా వందనం చేసి పావురాలు ఎగురవేశారు. ఈ సమావేశంలో సభ్యుల సమస్యలు, ఇబ్బందులు బ్రాంచ్ లోకల్ సెక్రటరీల ద్వారా తెలుసుకున్నారు. మెంబర్లను ఉద్దేశిస్తూ యూనియన్ భవిష్యత్తు కార్యాచరణపై మాట్లాడారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకులో సిబ్బంది సరిపోక పూర్తిస్థాయిలో ఖాతాదారులకు సేవలందించలేక పోతున్నామన్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రెండు రోజులపాటు బ్యాంకులు బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ బంద్ కు ఖాతాదారులు సహకరించాలని కోరారు. తుని రీజియన్ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న క్రొవ్విడి శ్రీనివాసరావు పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం మాడ్యూల్ బ్యాంకు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ కు ప్రకటించిన ప్యాకేజీ నుంచి కార్మికులకు జీతాలు చెల్లించాలి.

**విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలి.**
**విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి**
**స్టీల్ ప్లాంట్ కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలి.**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యపై కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ జిల్లాలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కేంద్ర కార్మిక సంఘాలు సిఐటియు, ఐ ఎన్ టి యు సి, ఐఎఫ్టియు, ఏఐసీసీటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేష బాబ్జి, ఐ ఎన్ టి యు సి నాయకులు తాళ్లూరి రాజు, ఐఎఫ్టియు నాయకులు దుర్గారావు, ఏఐసీసీ టి యు నాయకులు గొడుగు సత్యనారాయణ లు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేశామని కేంద్ర ప్రభుత్వం పైకి ప్రకటనలు ఇచ్చిన దొడ్డి దారిన ప్రైవేటీకరణ పనులను వేగవంతం చేసిందని ఇది చాలా దారుణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ కి ప్యాకేజీ ప్రకటించిందని ఆ ప్రకటించిన ప్యాకేజీ నుంచి అప్పులు తీర్చడానికి సొమ్మును ఉపయోగిస్తుందని కార్మికుల జీతాలు చెల్లించడానికి ఈ సొమ్మును ఉపయోగించాలని అన్నారు. ఏళ్ల తరబడి విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత పనులు కేటాయించాలని కార్మికులు ప్రజా సంఘాలు మేధావులు అడుగుతున్నా గాని కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ కు సొంత గనులు కేటాయించకుండా కాలయాపన చేస్తుందని సొంత గనుల కేటాయించి ఉంటే విశాఖ స్టీల్ ప్లాంట్ మరింత లాభాలతో ముందుకు వెళుతుందని తెలియజేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులను ఈ మధ్యకాలంలో 900 మందిని నిలుపుదల చేసినట్టు వార్తలు వస్తున్నావని తక్షణమే నిలుపుదల చేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని సంవత్సరాల తరబడి కార్మికుల పోరాడుతున్న ఈ పోరాటాన్ని పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం చాలా మొండిగా వ్యవహరిస్తుందని ఇది తగదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో నోరు మెదపాలని సొంత గనులు కేటాయింపు విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి గనులు కేటాయించే విధంగా కృషి చేయాలన్నారు. అవసరమైతే కార్మిక సంఘాలను, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఉమ్మడి కార్యాచరణతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని దానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అను నినాదంతో ఎందరో ప్రాణ త్యాగాల వల్ల వచ్చిన నవరత్న హోదా కలిగిన ఈ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కార్మిక సంఘాలు వెనక్కి తగ్గేది లేదని ప్రైవేటీకరణ ఆపే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమళ్ళ పద్మ, సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, ఐఎఫ్టియు నాయకులు నరసింహ, ఎస్ సత్తిబాబు, ఆర్ రాఘవ, ఐఎన్టీయూసీ నాయకులు, వివి రమణ, పి సాయి, కే రాజబాబు, ఏఐసి సిటీయు నాయకులు నరసరాజు, మెస్ యూనియన్ నాయకులు వీరబాబు, రాజు, పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలతో పాటు దంతాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలి

### గ్రామ ఉపసర్పంచ్ వసంత్




ప్రజా భూమి గండేపల్లి

గండేపల్లి మండలం మురారి గ్రామంలో జిఎస్ఎల్ దంత వైద్యశాల ఎన్ఎస్–ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్, దంత వైద్యశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వసంత్ మాట్లాడుతూ పరిసరాల పరి శుభ్రతతో పాటు దంత పరిశుభ్రత ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. కాకతీయ కళ్యాణ మండపం నందు ఉచిత వైద్య శిబిరానికి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ లు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో వ్యవసాయ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల దందా...

**అక్రమ లేఔట్లతో. భూములకు రెక్కలు... ఎవరైనా అడిగితే ఎమ్మెల్యే తాలూకా అంటూ సమాధానాలు....**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ






గతంలో పిఠాపురం అంటే ఒక ఊరు... కానీ ఇప్పుడు అది పిఠాపురం అంటే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా పోటీ చేసి నగడంతో పిఠాపురం పేరు ఇప్పుడు ఆ ప్రాంతం పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని పిలుస్తారు . ఆ ప్రాంతంలో ఏ వాహనం చూసిన పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అటు బోర్డులు దర్శనమిస్తాయి అదే తరహాలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పచ్చని పంట పొలాలను రియల్ ఎస్టేట్ భూములుగా మారుస్తూ అడిగితే పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అంటూ సమాధానాలు చెబుతున్నారు. భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లాలోని ఒక నగరం మరియు మునిసిపాలిటీ . 1,500 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఇది రాష్ట్రంలోని పురాతన పట్టణాలలో ఒకటి. పిఠాపురం 4వ శతాబ్దం నాటి ఆంధ్ర రాజ్యాలకు రాజధానిగా పనిచేసింది మరియు ఇప్పటికీ ఒక ముఖ్యమైన తీర్థయాత్ర గమ్యస్థానంగా ఉంది. కాకినాడ నుంచి పిఠాపురం కత్తిపూడి వరకు వెళ్తుంటే ఎక్కడ చూసినా రోడ్డుకు రెండువైపులా పచ్చటి పంట పొలాలతో కళకళలాడేవి పట్టణాలు పల్లెలు, ఇప్పుడు రిలేటెడ్ వ్యాపారం పేరుతో ఆ పొలాలను వెంచర్గా మారుతున్నాయి కొనుగోలుదారులు కూడా భవిష్యత్తులో దాన్ని పెట్టుబడిగా భావించి ఈ ఫ్లాట్ లను కొని బీడు భూములుగా మారుస్తున్నారు. ఒకప్పుడు నగరాలకు పట్టణాలకే పరిమితమైన రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇప్పుడు జోరు అందుకుంది.

**పట్టణంలో అక్రమ లేఔట్ల వ్యాపా రం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. జోరుగా రియల్ ఎస్టేట్ దందా.**

పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ వెంచర్లు ప్రభుత్వ ఖజానాకు భారీ గండి అనుమతి లేని స్థలాలు కొని నష్టపోతున్న ప్రజలు పిఠాపురం పట్టణంలో అక్రమ లేఔట్ల వ్యాపా రం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. శివారు ప్రాంతా ల్లో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పచ్చని పంట పొ లాలను అక్రమ లేఔట్లతో బీడుభూములుగా మార్చేస్తున్నారు. వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీ స్థాయిలో గండి కొడుతున్నారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తు లు తక్కువ ధరలకే భూములు కొని రూ.కోట్లల్లో లాభాలు గడిస్తున్నా రు. పేద ప్రజల ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని వారికి డబ్బు ఆశ చూపి తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేస్తున్నారు. పురపాలక సంఘం కార్యాలయం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా స్థలాలు విక్రయిస్తున్నారు. నిబంధనలకు తూట్లు పొడిచి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అక్రమ దందా సాగిస్తున్నారు. మరోవైపు పెరుగుతున్న డిమాండ్‌ను అవకాశంగా మలుచుకుని భూ దందాలకు తెగబడుతున్నారు. ఇలా వ్యవసాయ భూముల్ని వ్యవసాయేతర భూమి గా మారిస్తే దేశానికి ఆహార సమస్య వచ్చే పరిస్థితి దగ్గర్లోనే ఉంది. పంటలు పండే భూముల్లో ప్లాట్లు చేయడానికి వ్యవసాయేతర భూమిగా మార్చుకోవాలి. తహసీల్దార్ ఆఫీసులో అప్లై చేయాలి. భూమి రిజిస్ట్రేషన్ విలువలో పది శాతం నాలా రుసుం కింద చెల్లించాలి. ఆ తర్వాత తహసీల్దార్ ఆఫీసు నుంచి సబ్ కలెక్టర్ ఆఫీసుకు ఫైల్ పంపుతారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఆఫీసర్లు ఫీల్డ్ లెవల్లో పరిశీలన చేసి వ్యవసాయేతర భూమిగా మార్పు చేస్తూ సర్టిఫికెట్ ఇస్తారు. సంబంధిత భూయజమాని వెంచర్ కోసం 40 ఫీట్లతో ప్రధాన దారి, 33 ఫీట్లతో ఇంటర్నల్ రోడ్లు, మురికి కాల్వలు, విద్యుత్ లైన్లు, డ్రింకింగ్ వాటర్ వసతి కల్పించాలి. పార్కు, డంపింగ్ యార్డు, అంగన్వాడీ కేంద్రాలకు పంచాయతీ పేరిట 10 శాతం భూమిని రిజిస్ట్రేషన్ చేయించాలి. పంచాయతీ నుంచి పర్మిషన్ తీసుకోవాలి. అప్పుడే ప్లాట్ల పనులు చేపట్టాలి .వ్యవసాయేతర భూములుగా మార్చడాన్ని ప్రభుత్వాలు నియంత్రించక పోతే భవిష్యత్తులో తీవ్రమైన నష్టం ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇష్టం వచ్చినట్లు వ్యవసాయ భూములు లే ఔట్లుగా మారకుండా అవసరమైన మేరకే అనుమతులు ఇవ్వాలి. వ్యవసాయ భూములను రక్షించాలి, గ్రామంలోని భూముల్ని ఆ గ్రామస్తులే కొనుగోలు చేసే విధంగా చూడాలి. కొన్న ప్రతి గుంటలో పంటలు పండించే నిబంధన పెట్టాలి. లేకపోతే భవిష్యత్తులో ఆహార సమస్య తప్పదు. రైతు కోసమే ప్రభుత్వం అనే ఈ నాయకులు అక్కడే ఎమ్మెల్యే పండే పంట భూములు ఇలా రియల్ ఎస్టేట్ కొర్రల్లో చిక్కుకు పోతుంటే చూసి చూడనట్టు ఉండడాన్ని ప్రజలు ముక్కున వేలేసుకుంటు న్నారు. వ్యవసాయం సినిమాలకే పరిమితమా డైలాగులు సినిమాలకే నా ఇలా వ్యవసాయ భూములు రియల్ ఎస్టేట్ భూములుగా మారిపోతే రానున్న రోజుల్లో పరిస్థితి ఏమిటి చేబ్రోలు ఎమ్మెల్యే ఇంటి వద్ద నుండి చిత్రాడ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొలాలు రియల్ ఎస్టేట్ దందాలో చిక్కుకుపోవడం అది కాస్త ఎమ్మెల్యే గారి తాలూకా అంటూ కొంతమంది బెదిరింపులు చేస్తూ వ్యాపారాలు చేస్తుంటే మరి ఎమ్మెల్యే గారు ఏం చేస్తున్నారు అంటూ పిఠాపురం నగరవాసులు రాష్ట్ర రైతులు నోరు వెలగకుతున్నారు.. ఇప్పటికైనా రైతే రాజు రైతే వెన్నుముక అనే చెప్పుకునే ఈ ప్రభుత్వం రైతును పొలాలను రక్షిస్తుందా వేచి చూద్దాం.



## లేపాక్షిలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

ప్రజాభూమి,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. జనసేన కన్వీనర్ బాలాజీ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బాలాజీ మాట్లాడుతూ, 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని లేపాక్షిలో నాయకులు, కార్యకర్తల మధ్యన జరుపుకోవడం హర్షదాయకమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కవచం లాంటివాడన్నారు. జనసేన పార్టీ రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను మరింత చైతన్య పరచాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం– మలుగూరు రైల్వే స్టేషన్ మధ్యలో రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు విధి నిర్వహణలో ఉన్న కీ మ్యాన్ శ్రీను నాయక్ ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎర్రి స్వామి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలన చేయడం జరిగిందన్నారు. మృత దేహం వద్ద లభించిన సెల్ ఫోన్, లగేజ్ బ్యాగ్, ఆధార్ కార్డు ఆధారంగా మృతి చెందిన వ్యక్తి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మొరాదాబాద్, మొహల్లా చౌక్, బజార్ ఖాన్ కు చెందిన నిస్సార్ కుమారుడు ఇస్రార్ (35) గా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని బంధువులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. వ్యక్తి గురించి స్థానికంగా విచారణ చేస్తే పట్టణంలోని టీచర్స్ కాలనీలో సుధాకర్ నాయుడు నిర్వహిస్తున్న బ్యూటీ పార్లర్ లో పనిచేస్తున్నట్లు తెలిసిందన్నారు. దీనిపై కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన చేపట్టిన సిపిఐ మండల కార్యదర్శి డి. పెద్దయ్య.

ప్రజాభూమి,పుట్లూరు.




పుట్లూరు మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ నందు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ! సిపిఐ పార్టీ పిలుపుమేరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి, 32 మంది బలిదానాలతో నిర్మించిన ఉక్కు ఫ్యాక్టరీని రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేయడానికి పూను కుంటున్నారు. బడ్జెట్లో 11,400 కోట్ల రూపాయలు కేటాయింపులు చేసి తాత్కాలికంగా ఉపశమనం కలిగించేటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. విశాఖ ఉక్కు కర్మాగారానికి గనులు కేటాయించకుండా నష్టాల ఊబిలోకి నెట్టి తెగ నమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారు. పోక్సో కంపెనీకి, ఆర్థిక అరాచకవాది అదాని సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కావున ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రభుత్వం రంగంలో ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకురావడానికి నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎప్పటికైనా ప్రైవేటీకరణను నిలిపివేయాలని ఆయన సూచించారు.

## వైసిపి కార్యకర్తల పై టీడీపీ నాయకుల దాడి

### -బాధితులను పరామర్శించిన వైసీపీ నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండలం బాలంపల్లి పంచాయతీ జంగాలపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, మాజీ వాలంటీర్ అశ్వత్థ, దేవేగౌడ లపై అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సాయికుమార్, శ్రీనివాసులు, గోవిందప్ప గురువారం రాత్రి దాడి చేసినట్లు వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి ఆరోపించారు. రాత్రి 10 గంటల సమయంలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ద్విచక్ర వాహనంపై వస్తున్న అశ్వత్థ, దేవేగౌడ లపై ఇనుప రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి హత్యాయత్నం చేశారని తెలిపారు. తీవ్ర గాయాలకు గురైన బాధితులను స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారన్నారు. మెరుగైన చికిత్స కోసం బెంగళూరు తరలించారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గుడ్డంపల్లి వేణు రెడ్డి తో పాటు నాయకులు శివ, కృష్ణమూర్తి, అసిఫుల్లా తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ, వైకాపా కార్యకర్తలపై టిడిపి నాయకులు దాడి చేయడం హేయమైన చర్య గా ఖండించారు.కూటమి గూండాలు చేస్తున్న దౌర్జన్యాలను ప్రజలందరూ గమనిస్తున్నారని, వీరి అరాచకాలను ఆపకపోతే ప్రజలే తిరగబడి కూటమి నాయకులకు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆ పార్టీ నాయకులను అదుపు చేయాలని, లేనిపక్షంలో ప్రజా ఆందోళన తప్పదన్నారు. శాంతికి చిహ్నం గా ఉంటున్న హిందూపురంలో ఇలాంటి దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదన్నారు. హిందూపురంలో పీఏల ఆధిపత్యం కారణంగా వైకాపా కార్యకర్తలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు పునారవృతమైతే సహించేది లేదన్నారు.

## "అనంత" అభివృద్ధే నా అజెండా

- శిలాఫలకాల విషయంలో ఓ నేత వ్యాఖ్యలకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన
- ఎవరెవరో ఏవేవో మాట్లాడుతున్నారు.. నేను అవన్నీ పట్టించుకోను

అర్బన్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ప్రజాభూమి, అనంతపురము

శిలాఫలకాల విషయంలో నగరానికి చెందిన ఓ ముఖ్యనేత చేసిన వ్యాఖ్యలకు.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎవరెవరో ఏవేవో మాట్లాడుతున్నారని.. నేను అవన్నీ పట్టించుకోనని.. నా అజెండా అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. 40 ఏళ్ల నుంచి వారు చేయలేని పనులు నేను చేసి చూపిస్తానంటూ దగ్గుపాటి వ్యాఖ్యానించారు. శుక్రవారం స్థానిక అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన 7 మందికి 9లక్షల 50వేల రూపాయల చెక్కులు అందజేశారు. ఇప్పటివరకు 78 లక్షల రూపాయలు సీఎంఆర్ ఎఫ్ కింద సాయం చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తామిచ్చిన హామీల్లో మొదటి ఐదు సంతకాలు కీలకమైన వాటిపై ప్రభుత్వం చేసిందన్నారు. వాటిలో పింఛన్ల పెంపు, 16 వేలకు పైగా వరకు డీఎస్సీ పోస్టులు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి ఉన్నాయని చెప్పారు. పట్టణాభివృద్ధికి, గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. అసెంబ్లీలో తనకు రెండుసార్లు మాట్లాడే అవకాశం వచ్చిందని.. నగరంలో ప్రధాన సమస్యలుగా ఉన్న డంపింగ్ యార్డ్, ప్రొడక్షన్ వాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గురించి మాట్లాడానన్నారు. అక్టోబర్ 2లోపు డంపింగ్ యార్డ్ ను క్లియర్ చేసి చూపిస్తామన్నారు. రూ.88 కోట్లతో మరువవంక, నడిమివంక ప్రొటెక్షన్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా త్వరలో మంజూరవుతుందని.. ఆ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. గత 15ఏళ్లలో జరగని అభివృద్ధిని ఈ ఏడు నెలల్లోనే చేసి చూపిస్తున్నామన్నారు. రుద్రంపేట రోడ్డు పదేళ్ల నుంచి పెండింగ్ లో ఉందని.. తాను వచ్చిన ఆరు నెలల్లోనే రోడ్డు వేసినట్లు చెప్పారు. 40 కోట్లతో నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. అనంతపురం నగరాన్ని గతంలో పాలించిన నాయకులు 40 ఏళ్లుగా చేయని వాటిని నేను చేసి చూపిస్తానన్నారు. అనంతపురం నగరాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా మార్చడమే తన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ స్థలాలు, ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని.. ఆక్రమించిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకొని పార్కులు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలు నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుబాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సైఫుద్దిన్, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాస్, మాజీ కార్పొరేటర్ మల్లెల దుర్గేష్, టీడిపి నాయకులు డాక్టర్ హరి, మహిళా నాయకురాలు శ్రీదేవి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలు వరమా...! శాపమా....!!-పరిశ్రమల్లో కాలుతున్న పచ్చని చెట్లు....

### -చోద్యం చూస్తున్న పర్యావరణ, అటవీశాఖ అధికారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రాంతానికి పరిశ్రమలు వరమా.... శాపమా... అన్నది అర్థం కావడం లేదన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న పరిశ్రమల వల్ల ఈ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపాధి లేక పోయినప్పటికీ, పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల గాలి కాలుష్యం, ఆ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు ఇదే ప్రాంతంలో ఖాళీ స్థలాల్లో పడి వేయడం వల్ల భూమి కాలుష్యం, ఈ పరిశ్రమలకు ఉపయోగించే కలప కోసం పచ్చని చెట్లను నరికి వినియోగించడం వల్ల పచ్చని చెట్లు సైతం ఈ ప్రాంతంలో కనుమరుగవుతున్నాయి. దీంతో త్వరలో ఈ ప్రాంతం ఎడారిగా మారిపోవడంతో పాటు కాలుష్యం వల్ల వింత వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం ప్రాంతంలో అతిపెద్ద పారిశ్రామిక వాడలు ఉన్నాయి. ఈ పారిశ్రామిక వాడలో కొన్ని పరిశ్రమలు బాయిలర్లకు అటవీ సంపదను వినియోగిస్తున్నారు. నిజానికి ప్రతి పరిశ్రమ నిబంధనల మేరకు వారికి కేటాయించిన స్థలంలో 33 శాతం స్థలంలో చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉంది. అయితే ఈ నిబంధనను పరిశ్రమ నిర్వాహకులు గాలికి వదిలేసి 33 శాతం చెట్లను పెంచడం పక్కన పెట్టి ఉన్న చెట్లను సైతం నరికి పరిశ్రమల్లో బాయిలర్లకు వినియోగిస్తున్నారు. ముఖ్యంగా తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడలో ఉన్న వీర్గో అట్టల పరిశ్రమతో పాటు మరికొన్ని పరిశ్రమల నిర్వాహకులు అటవీ సంపదను వినియోగిస్తున్నారు. వీరితో పాటు లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో ఉన్న పరిశ్రమలు సైతం పచ్చని చెట్లను నరికి వారి పరిశ్రమల్లో వినియోగిస్తున్నారు. ఇక పరిగి





మండలం పైడేటీ రోడ్డులో ఉన్న పరిశ్రమలో సైతం పెద్ద ఎత్తున పచ్చని చెట్లను బాయిలర్లు ఉపయోగిస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అధికారులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు అక్రమ కలప వ్యాపారానికి ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అటవీశాఖ, పర్యావరణ అధికారులతో పాటు రెవెన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి పచ్చని చెట్లు పరిశ్రమల్లో కాలుతున్నాయి. పరిశ్రమల్లో కలపను ఉపయోగించడానికి అనుమతులు ఉన్నాయా అని పర్యావరణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ముని ప్రసాద్ కు అడిగితే అనుమతులు లేవని చెబుతున్నారు. కొన్ని పరిశ్రమ నిర్వాహకులు కలపను ఉపయోగిస్తున్నారని ఆయనకు గతంలో ఫిర్యాదు చేస్తే, పరిశ్రమలను తనిఖీ చేసి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప చర్యలు మాత్రం తీసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు నిబంధనల మేరకు పర్యావరణ, అటవీశాఖ, రెవిన్యూ శాఖ అధికారులతో పాటు పోలీసులు సైతం ఒక బృందంగా ఏర్పడి పరిశ్రమలను ఆకస్మిక తనిఖీ చేసి అటవీ సంపదను వినియోగించే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోకపోతే హిందూపురం ప్రాంతం ఎడారి కాక తప్పదు.

## మతిస్థిమితం లేని మహిళను బంధువుల చెంతకు చేర్చిన పోలీసులు -అభినందించిన ఎస్పీ వి. రత్న

ప్రజాభూమి హిందూపురం టౌన్

ఓ మతిస్థిమితం లేని మహిళ ను హిందూపురం పోలీసులు కాపాడి బంధువుల ఆచూకీ గుర్తించి వారి చెంతకు చేర్చారు. ఇందుకోసం సమయస్ఫూర్తితో వ్యవహరించిన పోలీసులను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న అభినందించారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ కు చెందిన పూజిత మతి స్థిమితం లేక ఇంటి నుండి వచ్చి భువనేశ్వర్ ట్రైన్ ఎక్కి బెంగళూరు వైపు వచ్చింది. అయితే ట్రైన్ కంపార్ట్ మెంట్ పక్కనే ఉన్న బెంగళూరుకు చెందిన వారి సెల్ ఫోన్ తీసుకొని వారి బంధువులతో ఫోన్ లో మాట్లాడారు. అయితే పూజిత హిందూపూర్ రైల్వే స్టేషన్ లో దిగి వెళ్లిపోయినదని , పూజిత భర్తకు ఫోన్ లో తెలుపగా, వెంటనే పూజిత భర్త సుమన్ రాయ్ వెస్ట్ బెంగాల్ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పశ్చిమ బెంగాల్ ఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ద్వారా సమాచారాన్ని చేరవేశారు. వెంటనే స్పందించిన జిల్లా పోలీసులు బృందాలను రంగం లోకి దింపారు. డిఎస్పీ కె.వి మహేష్ నేతృత్వంలో వెంటనే రంగంలోకి దిగిన టూ టౌన్, సిఐ కరీం,వన్ టౌన్ ఎస్ఐ శ్రీధర్ తన సిబ్బందితో మహిళను ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హిందూపూర్ రైల్వే ట్రాక్ సమీపంలో ఓ మహిళ



ఉన్నట్లు అక్కడ కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఆ ప్రాంతానికి పోలీసులు చేరుకొని మహిళను సురక్షితంగా కాపాడి వెంటనే పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని భర్త సుమన్ రాయికి ఫోన్ ద్వారా తెలియజేశారు. అక్కడి నుండి హుటాహుటిన పోలీస్ స్టేషన్ వచ్చిన భర్త సుమన్ రాయ్ కి ఆమె ను అప్పగించారు. జిల్లా ఎస్పీ వి. రత్న తీసుకున్న చొరవ హిందూపురం టూ టౌన్ సిఐ కరీం, ఎస్ఐ శ్రీధర్ ,పోలీస్ సిబ్బంది తమ భార్యని ప్రాణాలతో సురక్షితంగా అప్పజెప్పినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా మతిస్థిమితం లేని మహిళను సురక్షితంగా కాపాడి కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన హిందూపురం పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## మద్యం సేవించి విధులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

-నీటి సరఫరాలో నిర్లక్ష్యం ఉండకూడదు

-సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘ వ్యాప్తంగా వివిధ వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న వాటర్ మ్యాన్ లు, ఫిట్టర్లు మద్యం సేవించి విధుల్లోకి హాజరైతే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సంఘం శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ నీటి సరఫరా విభాగ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, చాలామంది సిబ్బంది మద్యం సేవించి హాజరవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. దీంతో పాటు కొంతమంది డబ్బులు ఇస్తే ఇచ్చిన వారి ప్రాంతానికి ఎక్కువ సమయం నీటిని వదులుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయన్నారు. ఈ రెండింటి పైన విచారణ చేస్తున్నామని, నిజమని తేలిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వచ్చే వేసవిలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలను ముందస్తుగానే తీసుకోవాలన్నారు. నీటి సరఫరా విషయంలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై వేటు తప్పదన్నారు. క్షేత్రస్థాయిలో



పనిచేసే వాటర్ మెన్ నుంచి కమిషనర్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పైప్ లైన్ లు ఎక్కడ లీకేజీ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా ప్రాంతాల వాటర్ మెన్ లపై ఉందన్నారు. లీకేజీలు అయిన వెంటనే సంబంధిత ఫిట్టర్, అమ్యూనిటీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే అంచనాలను సిద్ధం చేయించి, మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. పట్టణంలో ఎవరి వార్డులో నీటి సమస్య వస్తుందో ఆ వార్డులో పని చేసే సిబ్బంది పైన చర్యలు తీసుకుంటామన్నారు. నిర్లక్ష్యం వీడి, మద్యం సేవించకుండా విధులు నిర్వహించుకుని పోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ శోభన్ రెడ్డి, ఏఈ శంకర్, టెక్నికల్ అధికారి బండి ఆనంద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

నేడు అంతర్జాతీయ వినియోగదారుల రక్షణ దినోత్సవం

రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి.సురేష్ కుమార్

ప్రజాభూమి, అనంతపురము

వినియోగదారుల రక్షణ చట్టం గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి.సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా మార్చి 15వ తేదీ ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుకుంటు ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఏదో ఒక వస్తువు కొనుగోలు చేయడం, సేవలను ఉపయోగించుకోవటం సహజమని, ఈ నేపథ్యంలో నాణ్యత లేని ఉత్పత్తులు, తప్పుడు ప్రకటనలు, అధిక ధరలు, సరైన సేవలు అందకపోవడంవంటి సమస్యల నుంచి పరిహారం కోసం వినియోగదారులకు వినియోగదారుల రక్షణ చట్టం– 2019 అమలులో ఉందన్నారు.

### వినియోగదారుడికి ఉన్న హక్కులు :

సురక్షితమైన ఉత్పత్తులు, సేవలు పొందే హక్కు

న్యాయమైన ధరకు వస్తువులు, సేవలు పొందే హక్కు,

తప్పుడు ప్రకటనలు, మోసాల నుండి రక్షణ హక్కు, సమస్యలు ఎదురైతే, న్యాయ పరమైన పరిష్కారం పొందే హక్కు, నష్టం వాటిల్లితే నష్టపరిహారం పొందే హక్కు

ఈ చట్టంలో ఉన్నాయన్నారు. మారుతున్న కాలానికి, సాంకేతిక సౌలభ్యాలకు అనుగుణంగా ఈ–కామర్స్, ఆన్లైన్ వ్యాపారంపై నియంత్రణ ఈ చట్టంలో ఉన్నట్టు వివరించారు.



"ఇప్పటికే చాలా మంది ఆన్‌లైన్ సేవలను ఉపయోగిస్తున్నారు. ఆన్‌లైన్ షాపింగ్ కూడా ఈ చట్ట పరిధిలో ఉంటుంది.తప్పుడు ప్రకటనలు ఇచ్చే కంపెనీలకు జరిమానా , శిక్షతో తప్పుడు ప్రకటనలలో కనిపించే సెలబ్రిటీలపై కూడా చర్యలున్నాయి. రూ.1 కోటి లోపు కేసులు జిల్లా కమిషన్ ఎదుట, రూ.1 కోటి నుండి రూ.10 కోట్ల మధ్య కేసులు రాష్ట్ర కమిషన్ ఎదుట, రూ.10 కోట్ల పైబడిన కేసులు జాతీయ కమిషన్ ఎదుట దాఖలు చేయవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఇకపై వినియోగదారులు ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు నమోదు చేసే వెసులుబాటు ఉందన్నారు. నాణ్యత లేని ఉత్పత్తులపై (ప్రోడక్ట్ లయబులిటీ) తయారీదారులు, విక్రయదారులు, సేవాదారులు అందరూ బాధ్యత వహించాలని, వినియోగదారుడికి నష్టపరిహారం చెల్లించాలని,రెండేళ్ల కాల పరిమితికి లోబడి కమిషన్ ఎదుట ఫిర్యాదులు దాఖలు చేయవచ్చని తెలిపారు. "వినియోగదారుల్లో చైతన్యం రావాలి. అప్పుడే వినియోగదారుల రక్షణ చట్టం యొక్క లక్ష్యం నెరవేరుతుంది"అని సురేష్ కుమార్ పేర్కొన్నారు.

## అభాగ్యుల ఆకలి కేకలు పట్టవా?
### -ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ఎందరో అభాగ్యులు,అనాథలకు ఆశ్రయమిస్తూ, ఆకలిని తీరుస్తున్న జ్యోతిక్షేత్రంపై ఉక్కుపాదం మోపడం అన్యాయమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కలసపాడులో రమణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ మరియు కోస్తాంధ్ర ప్రాంతంలోని వేలమంది అభాగ్యులకు ఆపన్నహస్తంగా మారిన అనాథల ఆశ్రమం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి సరికాదన్నారు. జ్యోతిక్షేత్రాన్ని ఒక అనాథల నిలయంగా, సామాజికసేవాలయంగా, అభాగ్యులపాలిట ఆపన్నహస్తంగా చూసి అనుమతులు ఇవ్వాలన్నారు. అటవీ అధికారులు కూలగొట్టిన భవనాలను నిర్మించడమే కాక,ఆలయ నిర్మాణానికి అనుమతులు ఇప్పించి ప్రభుత్వ పెద్దలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. దేశంలో ఎక్కడా ఏ క్షేత్రంపై లేని వివక్ష ఒక్క జ్యోతి క్షేత్రంపై మాత్రమే ఎందుకు చూపుతుందో అర్థం కావడం లేదన్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి, వీలైనంత త్వరగా అటవీశాఖ అనుమతులు వచ్చేలా కృషి చేసి,ఆశ్రమం పునరుద్ధరణకు కృషి చేయాలన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని కదిరి రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న విజయ్ గార్డెన్స్ లో నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన మోపూరి సావిత్రి,మోపూరి గోపాల్ కుమార్తె మోపూరి సుకిత, చావల సందీప్ ల వివాహ వేడుకలకు శుక్రవారం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలకు హాజరైన వారితో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రామలింగారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ విజయ్ కుమార్ నాయుడు, నల్లపురెడ్డి పల్లె డిష్ వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## ఉయ్యాలవాడ విగ్రహ ఏర్పాటుకు రూ.20,000 ఆర్థిక సాయం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవల ప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్) పులివెందుల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి రైతు విభాగ అధ్యక్షులు తనవంతుగా 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల లో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలుముందుకు రావాలని కోరారు.ఇంతవరకుపులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలోఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడవిగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రఘురామి రెడ్డి , రాయలసీమ యూత్ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి , రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా సింగరాయ స్వామి ఆరాధన మహోత్సవాలు ఈ.ఓ నరసయ్య





ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి మఠం మండలంలో వెలసిన శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కొండాసింగరాయ స్వామి వారి ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవదాయ శాఖ కార్యనిర్వహన అధికారి బి. వి. నరసయ్య ఆధ్వర్యంలో గ్రామస్థులు సహకారంతో శుక్రవారం వైభవంగా నిర్వహిం చారు. చలువపందిళు ,,ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేశారు. మధ్యాహ్నం స్థానిక ప్రజలతో కలిసి భజన కార్యక్రమం ఏర్పాటుచేశారు. పూలమాలలతో దేవున్ని అలంకరించి వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ పూజలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమం లో స్వామి వారి భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చెన్నూపల్లె సుబ్బారెడ్డి, శ్రీ కొండాసింగరాయ స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎల్లటూరు సాంబ శివారెడ్డి, పూజ శివయ్య, సుధాకర్, మస్తాన్, శ్రీను భక్తులు, ఈ కార్యక్రమం భక్తులు,గ్రామస్తులతో కలసి నిరహించా మని కార్యనిర్వహన అధికారి బి. వి. నరసయ్య తెలిపారు.

## పౌర్ణమి సందర్భంగా అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో హెూమాలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఫాల్గుణ పూర్ణిమ సందర్భంగా ఆలయ ఈవో కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాములు, వేద పాఠశాల గురువు, శిష్య బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాతః కాలం నుండి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, చండీ మహా హెూమాలు దేవాలయంలో చాలా ఘనంగా నిర్వహించారు.

## టెన్త్ విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఈ నెల 17 నుంచి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆర్టీసీ డీఎం మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వద్ద బస్ పాస్ లేకపో యినా హాల్ టికెట్ చూసి పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఎక్కిం చుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పబ్లిక్ హాలిడే రోజుల్లోనూ పరీక్షలు ఉంటే అనుమతించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## కాశీనాయన ఆశ్రమంలో కూల్చిన కట్టడాలను ప్రభుత్వమే పునః నిర్మించాలి

### ఆశ్రమ అభివృద్ధికి శాశ్వత రక్షణ కలిపించాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

కాశినాయన మండలం జ్యోతి క్షేత్రం లో ప్రభుత్వం కూల్చి వేసిన కట్టడాలను ప్రభుత్వమే నిర్మించాలని సిపిఎం డిమాండ్ చేసింది. నేడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, కడప జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాస రెడ్డి లతో కూడిన సిపిఎం బృందం కాశి నాయన క్షేత్రం లో పర్యటించారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా దశల వారీగా కూల్చి వేసిన కట్టడాలను పరిశీలించి, ఆశ్రమ పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ కరువు ప్రాంత రైతుల సహాయంతో మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఆశ్రమ కట్టడాలను నిర్దయగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అటవీశాఖ కూల్చివేశారన్నారు.



తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో ఇచ్చిన ఆదేశాలతోనే కూల్చివేసారని ఆశ్రమ పెద్దలు చెబుతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల కూల్చిన కట్టడాలను లోకేష్ డబ్బులతో నిర్మిస్తున్నట్లు ప్రచారం చేయడం అభ్యంతరకర మన్నారు. ప్రభుత్వమే కట్టడాలను పునః నిర్మించి శాశ్వత రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. గత 12 సంవత్సరాలుగా ఆపివేయబడ్డ గర్భగుడి పనులు ప్రారంభానికి అనుమతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తోటి మనుసుల ఆకలి తీర్చడానికి రైతులు తాము పండించిన ధాన్యంలో కొంత భాగం ఆశ్రమానికి రాయల సీమ జిల్లాలలోని ప్రజలు ఇవ్వడం ఆనవాయితీ గా వుంది. ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న అన్నా క్యాంటిన్, డొక్కా సీతమ్మ భోజనాల కంటే ఎన్నో రెట్లు నాణ్యమైన భోజనం ఇక్కడ అందిస్తున్నారు. వందలాది ఒంటరి మహిళలు ఈ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతు న్నారు. ఇలాంటి సేవాకార్యక్రమాలను ప్రోత్సాహించాల్సిన ప్రభుత్వం ఇలాంటి చర్యలకుపాల్పడడం సరికాదు. స్వయం ప్రకటిత హిందూ మత రక్షకుడు పవన్ కళ్యాణ్ ఇంతటి దుర్మార్గంపై వారం రోజులుగా స్పందించిక పోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ళ మండల కార్యదర్శి యన్.. భైరవ ప్రసాద్, బి.మఠం కార్యదర్శి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీ పాదయాత్ర పూర్తి చేసిన మడూరు వెంకట శేషయ్యకు ఘన సన్మానం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం నుంచి కాశీకి సుమారు 1635 కిలోమీటర్లు మహాపాదయాత్రగా నడిచి వెళ్లి స్వామివారి దర్శనం చేసుకొని స్వగ్రామానికి చేరు కున్న తొండూరు మండలం మదూరు కు చెందిన వెంకట శేషయ్య ను శుక్రవారం గీతా మందిరం లో శ్రీ రంగనాథ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, సీఈఓ అల్లం రంగనాయ కులు ఎస్టీయూ సంఘ రాష్ట్ర ఉపాధ్యాయ నేత అంగడి నాగేంద్ర, శ్రీ వీరనారాయణ స్వామి అంధులఆశ్రమ చైర్మన్ రామ్మోహన్, మున్సిపల్ ఆఫీస్ సీనియర్ అకౌంటెంట్ రాఘవేంద్రారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఓం ప్రకాష్ , జర్నలిస్టు మల్లికార్జున తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాభగవద్గీత భక్త సమాజం ఆధ్వర్యం లో గీత మందిర ప్రముఖు లు తేరా పుల్లారెడ్డి,చిన్న ఆంజనేయులు, రాఘవ రెడ్డి, చంద్రశేఖర్




రెడ్డి, ప్రభావతమ్మ, అమరావత మ్మ గీత మందిర్ భాగవత భక్త సమాజం బృందం కూడా ఆయనను ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేత అంగడి నాగేంద్రలు మాట్లాడు తూ ప్రస్తుత కాలంలో పాదయాత్రగా 1635 కిలోమీ టర్లు 36 రోజులలో నడిచి ఆ కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులు అందుకోవడం మనందరికీ స్ఫూర్తిదా యకమన్నారు. హిందూ ధర్మ సంరక్షణకు, ప్రపంచ శాంతి కోసం వారు చేపట్టిన పాదయాత్ర దిగ్విజం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సన్మాన గ్రహీత కాశి మహా పాదయాత్ర పూర్తి చేసిన మదూరు వెంకట శేషయ్య మాట్లాడుతూ కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులతో అందరి అభిమానంతో ఆశీస్సులతో ఈ యాత్రను పూర్తి చేయడం జరిగిందన్నారు.ఈ యాత్ర చేయడం తన జీవితం లో ఒక మరుపురాని సంఘటన అని ఆయన వెల్లడించారు. ప్రపంచశాంతి కోరుతూ, హిందూ ధర్మ రక్షణ కోసం చేపట్టిన ఈ యాత్రలో తనతో పాటు కసునూరు సాంబశివారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారన్నారు. కాశీ మహా పాదయాత్రకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం

### ఇచ్చినహామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం
### విద్యార్థులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
### ప్రజాదర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి వినతుల వెల్లువ

ప్రజాభూమి, పులివెందుల

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వా న్ని గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నా రని,ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని రైతులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగన్ క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమా న్ని నిర్వహించారు. పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో



చరవాణిలో మాట్లాడి పరిష్కరింప జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలు అయిందన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీల ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ఉద్యోగాలు లేక యువత ఖాళీగా ఉన్నారన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ఇంతవర కు తల్లికి వందనం ,ఉచిత బస్సు ప్రయాణం , నిరుద్యోగ భృతి ఇలాంటి పథకాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారన్నారు. అనంతరం ఆయన వారు ఇచ్చిన విన్నతులను స్వీకరించి వారి సమస్యలను నెరవేర్చకు కృషి చేస్తామన్నారు.

## విద్యార్థులు క్షణికావేశంలో తప్పులు చేయరాదు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

విద్యార్థులు క్షణికావేశంలో తప్పులు చేయరాదని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ సూచించారు. శుక్రవారం వారు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులతో ఇష్టంగా చదవండి "ఆత్మహత్యలు వద్దు- బతికి సాధిద్దాం" అన్న అంశంపై టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చేతన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక స్థితి శక్తి సామర్థ్యాలను పరిగణలోకి తీసుకోకుండా తీవ్రమైన ఒత్తిడికి గురవుతూ తల్లిదండ్రుల ప్రేమ అనురాగాలను పక్కనపెట్టి ఇతరత్రా కారణాలతో జరుగుతున్న ఆత్మహత్య సంఘటనలు తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఇష్టంగా చదవండి ఆత్మహత్యలు వద్దు బతికి సాధిద్దాం అనే అంశంపై



విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపాలని ఉద్దేశంతో కడప జిల్లా టీఎన్ ఎస్ఎఫ్ బృందం పనిచేస్తుంద న్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ముందడుగు వేసి సదస్సులు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తొందరపాటు నిర్ణయాలతో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని కోరారు. అనంతరం హాస్టల్ నిర్వహణ విద్యార్థుల స్థితిగతులపై చర్చించి హాస్టల్లోనే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఫరీద్, ఆసిఫ్, హర్ష, నవీన్ పాల్గొన్నారు.

## జ్యోతి క్షేత్ర శాశ్వత పరిష్కారానికి కృషి చేద్దాం రాజకీయాలు చేయొద్దు

### రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కేకే చౌదరి, నియోజవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి
### ఆలయ అభివృద్ధికి ఐదు లక్షలు చెక్కును విరాళంగా అందచేసిన బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

నారా లోకేష్ ఆదేశాల మేరకు శ్రీ అవధూత కాశినాయన ఆశ్రమాన్ని మూడోవసారి సందర్శించిన రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డ్ చైర్మన్ కెకె చౌదరి, నియోజకవర్గం ఇంచార్జ్ రితిష్ రెడ్డి.అధికారులు కూల్చివేసిన భవనాలను పునః ప్రారంభించేందుకు పనులు మొదలుపెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తొందరపాటు చర్యలకు దిగడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.కొంతమంది వైసిపి నాయకులు పూర్తి విషయాలు తెలుసుకోకుండా నోటికి వచ్చిన విధంగా



మాట్లాడుతున్నారు. కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు వీరారెడ్డి హయాంలో మా టిడిపి ప్రభుత్వంలోనే ఈ ఆశ్రమానికి విద్యుత్ మరియు రహదారి ఏర్పాటు చేసి అన్ని విధాలుగా సహాయం చేశాం. జిల్లా వాసి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు ఉన్న సమయంలో కేంద్రంలో మీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పుడు ఈ ఆశ్రమానికి మీరు ఏమి చేశారు, అప్పుడే మీరు పర్మిషన్లు తెప్పించి ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది ఉండేది కాదు కదా అని ప్రశ్నించారు. నేను ఈ మండల వాసిని అని చెప్పుకునే ఒక నాయకుడు ఈ కాశినాయన క్షేత్రానికి ఏమి చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఆశ్రమ విషయంలో అవాక్కులు చవాకులు మాట్లాడకుండా ఆశ్రమ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ఐదు లక్షలు చెక్కును విరాళంగా కమిటీ నిర్వాహకులకు రితీష్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, మురుకూటి రాజారెడ్డి, అంజన్ రెడ్డి, బంగారు గురివిరెడ్డి, పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్, రవీంద్రారెడ్డి, కల్వకూరి రమణ, నియోజవర్గపు టిడిపి నాయకులు కార్యకర్తలు భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కోదండరాముని పౌర్ణమి కళ్యాణం

ప్రజా భూమి ఒంటిమిట్ట:

రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో శ్రీరాముని పౌర్ణమి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తిభరితమైన వాతావర ణంలో ఆలయ అర్చకులు వీణా రాఘవాచార్యులు, మనోజ్ పూజలు నిర్వహించారు.

**ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన ఆలయం:**ఈ పవిత్ర కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు హాజరయ్యారు. వేద మంత్రాల తో ఆలయ ప్రాంగణం మారుమోగింది. శ్రీ సీతారాముల పవిత్ర కల్యాణ ఘట్టం భక్తులను భక్తిసంద్రంలో ముంచెత్తింది.

**వేద మంత్రాల నడుమ కళ్యాణ వేడుక:** అర్చకుల మంత్రోచ్ఛారణలతో శ్రీరాముని పవిత్ర కల్యాణ వేడుక ఘనంగా జరిగింది. స్వామివారి కళ్యాణాన్ని తిలకిస్తూ భక్తులు "జై శ్రీరాం"



నినాదాలతో గగనాన్ని దద్దరిల్లించారు. ఆలయ ప్రాంగణం అనేక భజన మండళ్ల గీతాలతో భక్తిభావాన్ని మరింత పెంచింది. శ్రీరాముని పౌర్ణమి కళ్యాణ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. సీతా రాముల కల్యాణాన్ని తిలకించిన భక్తులు ఆనందంతో పరవశించారు. "సీతారాముల కల్యాణం చూడగానే జీవితం ధన్యమైంది"అంటూ భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# వైయస్సార్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శిగా ఉడుముల నారాయణరెడ్డి



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం వైఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గఆదేశాల మేరకు రాష్ట లీగల్ సెల్ కార్యదర్శిగా ఉడుముల రామనారాయణ రెడ్డి నినియమించడం జరిగింది.. ఈసదర్భంగామాజీముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిరికి,మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబుకి, గిద్దలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డికి కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి గారికి అభినందనలు తెలిపారు, ఉడుముల రామనారాయణ రెడ్డి కి ఈ అవకాశం కల్పించినందుకు అందరికి ధన్యవాదములు తెలిపారు.

# పాల్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్దారవీడులోని కుంటలో ఆ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ సేవ స్పూర్తితో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నడు జరగని జనసేన పండుగ గ్రామ గ్రామాన జరుగుతుందని చిన్న పాల్ తెలిపారు. గెలిచి విజయోత్సవ సభ నిర్వహించుకుందామని చెప్పినట్లుగానే అధినేత చేశారని పేర్కొన్నారు. అనంతరం వెయ్యి మందికి భోజనం వివరణ కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాకం సందీప్, జడ్డ రాజు, ఎనిబెర జాని, కొదమల బాబు, వెంకటేశ్వర్లు, ఆవుల రాజు, వినయ్ కుమార్, శ్రీరామ్, పాపయ్య, సతీష్, నాగేష్ తదితర నాయకులు పెద్దఎత్తునపాల్గొన్నారు

# షిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించిన పోలేపల్లి జనార్ధన్



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం తర్లపాడు వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయమని శ్రీశైలం వాసవి సముదాయ సత్ర సభ్యులు పోలేపల్లి .జనార్ధన్ రావు అన్నారు. తర్లపాడు శిరిడి సాయి మందిరం ఆవరణలో ఆలయ చైర్మన్ మాదాల. నాగ మల్లికార్జున ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని పోలేపల్లి.జనార్ధన్ ప్రారంభించారు. అనంతరం జనార్ధన్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు గ్రామాలలో,రహదారులలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటుచేయాలని ఆయన కోరారు. రిటైర్డ్ టీచర్ కోలగట్ల. నారాయణరెడ్డి, నెహ్రు యూత్ అధ్యక్షులు బెదుదూరి. పుల్లయ్య, కుందూరు. పెద్ద కాశిరెడ్డి, మాదాల. శంకర్, కోటేశ్వరరావు, గాలి. రంగారెడ్డి పాల్గొని పానకం పంపిణీ చేశారు.

# ఇందిర ఇంజనీరింగ్ కళాశాలకి న్యాక్ 'బి' గ్రేడ్




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురంలోని ఇందిర ఇంజనీరింగ్ కళాశాలకి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ న్యాక్ 'బి'గ్రేడ్ జారీ చేసింది. కళాశాలలో అమలు చేసే విద్యా విధానాలు, ఫలి తాలు, అధ్యాపకులు, పరిశో ధనా విభాగాలు, మౌలిక సౌకర్యాలు, విద్యార్థులకు అందించే సదుపాయాలు లాంటి విభాగాల్లో నాణ్యతను పరీక్షించి, దాని ఆధారంగా గ్రేడ్లను న్యాక్ జారీ చేస్తుంది. ఫిబ్రవరి 28 నుండి నుంచి మార్చ్ 1 తేదీ వరకు ఇందిర కళాశాలలో పర్యటించిన న్యాక్ బృందంమౌలిక సదుపాయాలు, విద్యా.విధానాలు, కళాశాల అవలంభిస్తున్నవిధానాలపై సంతృప్తి వ్యక్తం చేసి 'బి' గ్రేడ్ ఇచ్చినట్లు కళాశాల చైర్మన్ వెన్నా హను మారెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎం రాఘవేంద్ర తెలిపారు. ఈ ఘనతసాధిం చటానికి కృషి.చేసినటువంటి కళాశాలలోని అధ్యాపకబృందానికి, అధ్యాపకేతర బృందానికి ,విద్యా ర్థులకు అందరికి కళాశాల చైర్మన్ వెన్నాహనుమారెడ్డి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. కందుల రాజశేఖరరెడ్డి విభాగదీపతులు కె సురేంద్ర రెడ్డి, సిహెచ్. పుష్పలత, సత్యవాణి, ఎస్.కె . నసీమ, ఎన్ గంగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంతలను పూడిపించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు





ప్రజాభూమి పోరుమామిళ్ల:

రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు గురువారం రాత్రి జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు పోరుమామిళ్ల డి. శ్రీనివాసులు, కాసినాయ పోలీస్ స్టేషన్ సిబ్బంది తో కలిసి పల్లె నిద్ర కార్యక్రమంను కాశినాయన మండలం లోని ఓబుళపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా అక్కడి ప్రజలు ఓబుళపురం క్రాస్ లో రోడ్డు మలుపు వద్ద పక్కన ఒక పెద్ద గుంత ఏర్పడి అక్కడి వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని చెప్పగా శుక్రవారం ఉదయం స్థానికుల సహాయంతో ఆ గుంతను పూర్చడం జరిగింది. ప్రజలు సర్కిల్ ఇన్స్పెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఒంటిమిట్ట రామాలయం నుండి అమెరికాకు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు



ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట కోదండ రామాలయం నుండి గత 20 సంవత్సరాలుగా ఆనవాయితీగా ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలను సాలా బాద్ చెందిన మల్లారెడ్డి కుమారుడు వెంకట సుబ్బారెడ్డి తీసుకెళ్లి అమెరికాలోని రామాలయంలో ఇవ్వడం ఆనవాయి ఈ మేరకుకు శుక్రవారం ఒంటిమిట్ట రామాలయం నుండి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను పూజా కార్యక్రమం నిర్వహించి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలోముమ్మడి మల్లారెడ్డి కుమారుడు వెంకటసుబ్బారెడ్డి తల్లి లలితమ్మ కోడలు భాను శ్రీ కుమార్తెలు తన్వి,ఈక్షిత, మరియు సుదర్శన్ రెడ్డి, శ్రీ వాసవి,జస్వంత్ రెడ్డి,వేదాంసి. మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించినారు.

# ఏపీలో క్రీడారంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**రాష్ట్రంలో స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ విలేజీల స్థాపనకు ప్రభుత్వం కసరత్తు**
**అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేసే దిశగా సీఎం చంద్రబాబు, విద్యాశాఖమంత్రి లోకేష్ ఆదేశాలు**
**శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**



ప్రజాభూమి, పులివెందుల

ఆంధ్రప్రదేశ్ లోక్రీడారంగానికి పూర్వవైభవం చేకూరుతుందని,ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల ను రూపొందిస్తుందని, రాష్ట్రంలో స్పోర్ట్స్ సిటీ స్పోర్ట్స్ విలేజ్ స్థాపనకు ప్రభుత్వం కసరత్తు చేస్తుం ది అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో కడప జిల్లా హాకీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 34వ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా ఆయన శుక్రవారం హాజరై క్రీడలు ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 2014 నుంచి 2019 వరకూ అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇండోర్ స్టేడియంలు, అవుట్ డోర్ స్టేడియంల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి 90శాతం పను లు పూర్తి చేసిందన్నారు.కానీ ఆ తర్వాత అధికా రంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం క్రీడారంగాన్ని ప్రోత్సహించకుండా నిర్వీర్యం చేసిందన్నారు. క్రీడాకారులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా వారిని నిరుత్సాహపరచారన్నారు.ఫలితంగా రాష్ట్రంలో క్రీడారంగం భ్రష్టు పట్టిపోయిందన్నారు.

క్రీడారంగం బలోపేతానికి అధిక ప్రాధాన్యం

టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత క్రీడారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ముఖ్యంగా విద్యాశాఖామంత్రి లోకేష్ స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో అనేక మార్పులు తీసుకొచ్చార న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4059 ఆట స్థలాలు లేని పాఠశాలలను గుర్తించి ఆట స్థలాల ఏర్పాటుకు జీవోలను తీసుకొచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ వంటి పట్టణాల్లో క్రీడారంగాన్ని అభివృద్ధి చేసేందు కు ప్రత్యేక కార్యాచరణ రుపొందించారన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని, వారికి కావాల్సిన సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తుందన్నారు. వారి కోసం ప్రత్యేకంగా స్పోర్ట్స్ పాలసీలను అమలు చేస్తుందన్నారు. అలాగే క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకు పీపీపీ విధానాన్ని కూడా అమలు చేస్తున్నామన్నారు. విద్యాసంస్థలలో ప్రతి 100 సీట్లలో 03 సీట్లు క్రీడాకారులకి కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.విజయంతో సంబంధం లేకుండా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆయన పేర్కొన్నారు.అంతకు ముందు గా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి క్రీడా జట్లు పాల్గొని జెండాలు పట్టుకుని మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.అలాగే రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి వచ్చిన టీములోని క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని ప్రోత్సహించి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్ర మం లో క్రీడా శాఖ అధికారులు, సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరుణాల మహోత్సవం

**బండలాగుడు పోటీలను ప్రారంభించిన టిడిపిరాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామర్తి జగన్ మోహన్ రాజు**

ప్రజా భూమి ఒంటిమిట్ట



మండలం పరిధిలోని వెంకటాయపల్లి గ్రామం ఓబులేసు కొనలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరణాల మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ఆయన సతీమణి లక్ష్మమ్మ లో ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం హెూమము పూజా కార్యక్రమాలు నిర్వహించారు స్వామివారి దర్శనానికి వచ్చిన వందలాది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు మధ్యాహ్నం మూడు గంటలకు సీనియర్ కేటగిరి తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజు తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి లువృషభ రాజులచే బండ లాగుడు పోటీలు ప్రారంభించారు ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 70000,వేలు అలాగే రెండో బహుమతి 50,000, వేలు మూడో బహుమతి 30000 ప్రధానం చేశారు రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారుతొమ్మిది గంటలకు సినీ ఆర్కెస్ట్రా వారిచే పాటకచేరి అలరించింది ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బిలి రాయుడు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ తదితరులు పాల్గొన్నారు..

# లలితాదేవికి కుంకుమార్చన

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పాల్గుణ శుద్ద పౌర్ణమి సందర్భంగా శుక్రవారం పాత మార్కెట్ లోని లలితా దేవి రతనాల వెంకటేశ్వర స్వామి వారి (అన్నా చెల్లెలు) ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలం నుండి స్వామి, అమ్మవారికి విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు, మహా నివేదనం, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి మహిళలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

# రైలు కిందపడి విశ్రాంతి ఉపాధ్యాయుడు మృతి

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని పొరపాటు సమీపంలో మతిస్థిమితం లేక విశ్రాంతి ఉద్యోగి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు బీమ్ చర్ల శివారెడ్డి అధ్యాపకుడుగా పని చేస్తూ పదవి విరమణ చెందాడు. గత కొద్ది రోజులుగా ఈయనకు మతిస్థిమితం సరిగా లేక తిరుగుతుండే వాడని తెలిపారు. శుక్రవారం ఆయన రైలు కింద పడి చనిపోయినట్లు తెలిపారు.

# మూడు దశాబ్దాల సమస్య పరిష్కారానికి ముందడుగు

**అసెంబ్లీలో డంపింగ్ యార్డ్ సమస్యపై ఎమ్మెల్యే ప్రస్తావించడంపై కాలనీ వాసుల హర్షం**

ప్రజాభూమి, అనంతపురము



గత మూడు దశాబ్దాలుగా డంపింగ్ యార్డ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సమయంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శాశ్వత పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేశారని రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశంలో డంపింగ్ యార్డ్ సమస్యను ప్రస్తావించడంపై శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిని టిడిపి కార్యాలయంలో రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఏ నాయకుడూ ఇంత చొరవ తీసుకోలేదని వారు ప్రశంసించారు. అక్టోబర్ 2 లోపల డంపింగ్ యార్డ్ ని క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు రాజీవ్ కాలనీ వాసులకు ఎమ్మెల్యే తెలిపారు. మరోవైపు యార్డును అక్కడి నుంచి నగరానికి దూరంగా తరలించేందుకు స్థలం కేటాయించాలని వారు ఎమ్మెల్యే ను కోరారు. ఖచ్చితంగా డంపింగ్ యార్డ్ ను వేరే చోటికి తరలిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. దీనిపై రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ఈ సమస్యతో వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అయితే ఎవరూ దీనికి పరిష్కారం చూపలేదన్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ డంపింగ్ తరలిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు అసెంబ్లీలో కూడా ఈ సమస్యను ప్రస్తావించడంతో పాటు శాశ్వత పరిష్కారానికి అడుగులు పడ్డాయన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇచ్చిన మాట నెరవేర్చే నాయకుడని, ఈ సందర్భంగా టిడిపి నాయకులు అన్నారు. డంపింగ్ యార్డ్ ను తరలించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యేకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు డాక్టర్ హరి, దాదాపీర్, శోభ, సాదిక్, బాబు, ధనమూర్తి, మహబూబ్, నారాయణస్వామి, శివ, రమణ, రహీమ్, సావిత్రమ్మ, డిష్ గోపాల్ రాజీవ్ కాలని పంచాయితి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వైసీపీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: అన్నా

**సమస్యలు తన దృష్టికి తీసుకోని రావాలి అని కార్యకర్తలకు ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే అన్నా**

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ప్రతి ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని గిద్దలూరు మాజీ.శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు కోరారు.శుక్రవారం మార్కాపురం టౌన్ జవహర్ నగర్ కాలనీలోని వైస్సార్ కాంగ్రెస్పార్టీకార్యాలయంలో తర్లుపాడు మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ నేను అను నిత్యం ప్రజలలోనే ఉంటున్నానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలి అని కార్యకర్తలకు ధైర్యం చెప్పడం జరిగింది.గెలిచినా ఓడినా ప్రజల మధ్యన ఉండటమే నా కర్తవ్యమన్నారు. ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ పథకాలు చెప్పి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చారన్నారు. ఇలాంటి హామీలు మన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇవ్వరన్నారు. చేయగలిగిందే చెప్తాడు-చెప్పిందే చేస్తాడు మన నాయకుడు అన్నారు.వచ్చే ఎన్నికలలో మార్కాపురం నియోజకవర్గంలో వైస్సార్సీపీ జెండా రేపరేపలాడే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం లోని మార్కెట్ యార్డ్ నందు ఏ.పీ.మార్కెఫెడ్ మరియు నా ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల, కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. దళారుల నుంచి రైతులను రక్షించేందుకు కూటమి ప్రభుత్వం కందులు మరియు శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లుగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. కనీస మద్దతుధరరైతులకుకల్పించేందుకు శనగల తో పాటు కందులు, మినుములు ఈ కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేస్తారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి రైతులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఒక క్వి%శీ%టాల్ కందులు రూ.7550 మరియు శనగలు రూ.5650 కు మార్కుఫెడ్, నాఫెడ్ వారి ఆధ్వర్యంలో కొనుగోలు జరుగుతుందని, కంది, శనగల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కుఫెడ్ డీ.ఎం హరి కృష్ణ, మార్కాపురం ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, పి.ఏ.సి.యస్ రమాదేవి, కాశయ్య, సుధాకర్ రెడ్డి మరియు మార్కాపురం మండల రైతుసేవాకేంద్రాల సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.
and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677